ప్రజాశక్తి

శుక్రవారం 21 జులై 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా







బోట్లు ప్రారంభోత్సవం అనంతరం బోటులో ప్రయాణిస్తున్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

కాల్వల్లో క్లీనింగ్ బోట్లు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో "మిషన్–కష్ణానది కాలవల ప్రక్షాళన"లో భాగంగా నగరంలోని బందర్ కాల్వ, ఏలూరు కాల్వ, రైవస్ కాల్వ, కాల్వలోనీ ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను తొలగించేందుకు ఏర్పాటు చేసిన క్లీనింగ్ బోట్లను గురువారం నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ ప్రారంభించారు. నగరపాలక సంస్థ కార్యాలయం ముందు ఉన్న కెనాల్ బండ్ వద్ద మూడు క్లీనింగ్ బోట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాని కోరారు. నగరంలోని మూడు కాలువలు పై చెత్త వేయకుండా బందర్ కెనాల్

(మిగతా 6లో)

సీజనల్ వ్యాధులతో

భయం... భయం...

- ఏడు నెలల్లో జిల్లావ్యాప్తంగా 79 మలేరియా, డెంగ్యూ కేసులు
- విజయవాడలోనే 26 కేసులు
- మురికివాడల్లో అధిక శాతం నమోదు



ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

వర్షా కాలం ప్రారంభం కావడంతో ప్రజల్లో సీజనల్ వ్యాధుల భయాందోళనలు వెంటాడుతున్నాయి. మరో వైపు 2023 జనవరి నుంచి ఇప్పటి వరకు ఎన్టీఆర్ జిల్లాలో 79 మంది బాధితులు మలేరియా, డెంగ్యూ బారిన పడినట్లు జిల్లా వైద్య అధికారులు చెబుతున్నారు. ఈ బాధితుల్లో 60 కేసులు మలేరియా కాగా 19 డెంగ్యూ కేసులు ట్రేస్ అయినట్లు పేర్కొంటున్నారు. విజయవాడలో 10 డెంగ్యూ, 16 మలేరియా కేసులు నమోదయ్యాయి. పోయిన సంవత్సరంలో 100కుపైగా కేసులు నమోదయ్యాయి. గతేడాదితో పోల్చితే కేసుల సంఖ్య తక్కువేనని చెబుతున్నా పరిస్థితుల ప్రభావం వల్ల కొంత మేరకు పెరిగే అవకాశాన్ని కొట్టివేయలేక పోతున్నారు. ఇదిలా ఉంటే గత కొన్ని రోజులుగా ముసురు పట్టింది. దీంతో చిన్న పాటి జల్లుల నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. చల్లని వాతావరణంలో ఈ రోగాలు మరింతగా ప్రబలే అవకాశం ఉండటంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. దీనికి తోడు చిన్న పాటి వానలకు కూడా నగరంలోని లోతట్టు ప్రాంతాలు, రోడ్లు జలమయం అయిపోతున్నాయి. అంతేకాకుండా చెత్తా చెదారం, ప్లాస్టిక్ వస్తువులతో నిండిపోతుండటంతో అంతర్గత డ్రైనేజీతో పాటు ఓపెన్ డ్రైయిన్‌లు కూడా సరిగా పని చేయడం లేదు. పారుదల నిలచి పోతుండటంతో రోడ్లపైకి మురుగు నీరు వచ్చి చేరుతోంది. మరో వైపు పారిశుధ్య నిర్వహణ, మురుగు కాల్వల నిర్వహణ సక్రమంగా ఉండటం లేదని విమర్శలు ఉన్నాయి. దీంతో ఇవి దోమలకు నిలయాలుగా మారుతున్నాయి. గత మాసం వరకు ఎండలు తీవ్ర స్థాయిలో ఉండటం వల్ల దోమలు కాస్తా తగ్గాయి. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో దోమల బెడద

(మిగతా 6లో)

ఈ వార్తలు లోపలి పేజీల్లో



విజయవాడలో ప్రదర్శన నిర్వహిస్తున్న ముఠా కార్మికులు, చిత్రంలో బాబూరావు, సీతారాములు తదితరులు

కూలి పెంచాలని ముఠా కార్మికుల ప్రదర్శన



డిఎంహెచ్‌ఓకు వినతిపత్రం సమర్పించిన చర్చిస్తున్న ఆశా వర్కర్స్ యూనియన్ ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల తదితరులు

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



డిఒఒకు వినతిపత్రం సమర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు ఎస్‌పి.మనోహర్, సుందరయ్య తదితరులు

ఉపాధ్యాయుల సమస్యలపై యుటిఎఫ్ వినతి



పోస్టర్ ఆవిష్కరణలో వడ్డే శోభనాద్రీశ్వరరావు, వి.కృష్ణయ్య, వై.కేశవరావు తదితరులు

రైతు సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

పోలీసులు అదుపులోకి తీసుకున్న జూదరులతో నిండిపోయిన గన్నవరం పోలీసుస్టేషన్



కోడిపందేలపై దాడులు

- అదుపులో 72 మంది జూదరులు
- రూ.10.98 లక్షలు స్వాధీనం

ప్రజాశక్తి - గన్నవరం : కృష్ణాజిల్లా గన్నవరం మండలం సూరంపల్లి వద్ద మామిడి తోటలో సాగుతున్న ఆర్గనైజింగ్ కోడి పందాలపై స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరీ (ఎస్‌ఇబి) పోలీసులు గురువారం ఒక పథకం ప్రకారం దాడులు చేశారు. పోలీసుల దాడుల్లో జూదరులు 74 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.10.98 లక్షల నగదు, 8 కార్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో నలుగురు సిఐలు, ఏడుగురు ఎస్‌ఐలు, మరో 25 మంది సిబ్బంది పాల్గొన్నారని తెలిసింది. అయితే మధ్యాహ్నం 11 నుంచి సాయంత్రం 6 గంటల వరకు గన్నవరం పోలీసుస్టేషన్ వద్ద పెద్దఎత్తున హైడ్రామా నడిచింది. మీడియా వారిని కూడా పోలీసులు స్టేషన్లోకి అనుమతించకుండా గేట్లు మూసివేశారు. సేకరించిన వివరాల ప్రకారం...గన్నవరం నియోజకవర్గంలోని విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో వైసిపికి చెందిన నాగిరెడ్డి అనే వ్యక్తి పెదఖర్మ కార్యక్రమానికి కృష్ణా, గుంటూరు, ఎన్‌టిఆర్, ఉభయగోదావరి జిల్లాల నుంచి కోడి పందాలు వేయడంలో సిద్ధహస్తులైన పలువురు ప్రముఖులు, యువకులు వచ్చారు. వీరిలో సుమారు వందమంది వరకు సూరంపల్లి ప్రాంతంలోని ఓ మామిడి తోటలోకి వెళ్లారు. వీరిని కోడిపందాల నిర్వాహకులు ఫోన్ల ద్వారా తోటలోకి రప్పించారు. వీరిలో కొందరు యువకులు బంగారు గొలుసులు, కడియాలు ధరించి నగదు బ్యాగులతో వచ్చినట్లు తెలిసింది. నిర్వాహకులు కోడి పందేలు వేసేందుకు రంగం సిద్ధచేయగా, ముందుగా వచ్చిన సమాచారంతో ఎస్ఇడి పోలీసులు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టారు. దీంతో కొంతమంది యువకులు

(మిగతా 6లో)

కాల్వల్లో ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపునకు ప్రతిపాదనలు

కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డాక్టర్ సమీర్ శర్మ ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని ప్రధాన కాల్వల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించేందుకు అవసరమైన ప్రతిపాదనలను నగరపాలక సంస్థ రూపొందించి కాలుష్య నియంత్రణ మండలికి అందజేయాలని కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డా. సమీర్ శర్మ అన్నారు. నగర వాసుల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేలా జల కాలుష్య నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై గురువారం ఆయన ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ నగరంలో బందరు, ఏలూరు, రైవస్, ప్రధాన కాలువలతోపాటు బుడమేరులో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుని నీటితోపాటు పరిసరాలు దుర్గంధపూరితమై కాలుష్యానికి కారణాలుగా ఉన్నాయన్నారు. ఇప్పటికే గుర్రపుడెక్క, సిల్ట్, వ్యర్థాలను తొలగించామన్నారు. అయినప్పటికి కాలువలలో ప్రతీ రోజు ప్లాస్టిక్ వ్యర్థాలతో నీటి ప్రవాహానికి అడ్డుపడి జల కాలుష్యం జరుగుతోందన్నారు. ఈ వ్యర్థాలను మిషనరీ ద్వారా తొలగించేందుకు యోచిస్తున్నామని, దీనిలో భాగంగా నగర పాలక సంస్థకు కాలుష్య నియంత్రణ మండలి ద్వారా మిషనరీ కొనుగోలుకు తగిన నిధులను కేటాయించాలని కోరారు. నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకకర్ పుడ్కర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో కాలువల పై ఉన్న వంతెనల వద్ద మెష్‌లను ఏర్పాటు చేసి


(మిగతా 6లో)



సమావేశంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు, విఎంసి కమిషనర్ దినకర్ తదితరులు

విఆర్‌ఎల రిలే దీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ: విఆర్‌ఎలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నందిగామ ఆర్డీవో కార్యాలయం వద్ద వీఆర్‌ఏలు రిలే నిరాహార దీక్షలు గురువారం ప్రారంభించారు. విఆర్‌ఎల నుండి 2021 నుండి జీతంలో కట్ చేసిన డిఎ తిరిగి చెల్లించాలన్నారు. నామినిగా పనిచేస్తున్న విఆర్‌ఎలకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. వీఆర్‌ఏ పని చేస్తూ 65 సంవత్సరాలు దాటి చనిపోయిన కుటుంబంలో వయసుతో సంబంధం లేకుండా ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. వీఆర్‌ఏ నుండి వీఆరోఒగా జీవో 13 ప్రకారం సీనియార్టీ ప్రకారం ఇంటర్ క్వాలిఫికేషన్‌తో ప్రమోషన్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు కుక్కల శ్రీనివాసరావు, నాయకులు జి.జానకి రామయ్య, టి నరసింహారావు షేక్ జాన్వి, ఎ.హేమలత, ఎం గురవయ్య, జి.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వీరులపాడు:** స్థానిక ఎంఆర్‌ఓ కార్యాలయం వద్ద వీఆర్‌ఏలు రిలే నిరాహార దీక్షలు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం అధ్యక్షుడు చింతల వెంకటేశ్వరరావు, మస్తాన్వలి, చిట్టిబాబు, మరియమ్మ, సిఐటియు మండల కార్యదర్శి లాల్ అహ్మద్ గౌస్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చాట్ల రవి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా నాయకులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.



నందిగామలో...



వీరులపాడులో...

సిఎంఎ భవనం ప్రారంభం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా విజయవాడ ఛాప్టర్ నూతన భవనాన్ని పటమటలోని కరణం వీధి నందు గురువారం ప్రారంభమైంది. నూతన భవనాన్ని ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ విజేందర్ శర్మ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో విజయవాడ చాప్టర్ చైర్మన్ సీతారామస్వామి పాల్గొని నూతన భవనం ప్రారంభించడం వలన ఎంతో మంది విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా కౌన్సిల్ సభ్యులు, రీజనల్ కౌన్సిల్ సభ్యులు, విజయవాడ ఛాప్టర్ సభ్యులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఛాప్టర్ సభ్యులు విజేందర్ శర్మ, రేఖ శర్మ, శంకర్ పాణికర్, పద్మనాభన్, సుంకర పాపారావు,. వినయ రంజన్, సుంకర పూర్ణిమ పాల్గొన్నారు.



25న విద్యాసంస్థల బంద్

ప్రజాశక్తి-నందిగామ: వైసీపీ ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా ఈ నెల 25న విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు టిఎన్ఎస్ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఈపూరి వినోద్ తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల పెంపుదలపై చర్యలు తీసుకోవాలని, కార్పొరేట్ విద్యాసంస్థలలో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులు మాత్రమే వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

మణిపూర్ నిందితులను శిక్షించాలి

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరిగిన దుశ్చర్యలను ఎల్ఐసి మహిళా ఉద్యోగుల సమన్వయ కమిటీ ఉద్యోగుల సంఘం ఒక ప్రకటనలో ఖండించింది. ఈసందర్భంగా ఉద్యోగల మహిళా కన్వీనర్ కె.భవానీదేవి, మహిళా కో కన్వీనర్ వి.మణికుమారి ఒక ప్రకటనలో దీనికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇద్దరు యువతులను వివస్త్రలను చేసే స్థాయికి దిగజారుతుంటే విశ్వగురువులమని ప్రగల్భాలు పలికే పెద్దలు ఏం చేస్తున్నట్లు అని వారు ప్రశ్నించారు. ఈసంఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. గత మూడు నెలలుగా మణిపూర్‌లో హింసలు చెలరేగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తగు రీతిఒలో స్పందించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని కోరారు.

15వ డివిజన్ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా : బెల్లం దుర్గ

ప్రజాశక్తి-విజయవాడ: తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దెరామమోహన్‌కు రానున్న ఎన్నికల్లో ఓటమి భయం పట్టుకుందని డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ అన్నారు. స్థానిక 15వ డివిజన్ రామలింగేశ్వర నగర్‌లోపి వైసీపీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో ఓట్లు తొలగిస్తున్నారని, దొంగ ఓట్లు చేర్పుతున్నారని ఎమ్మెల్యే గద్దెరామమోహన్ గగ్గోలు పెడుతున్నాడని, ఆయనకు ఎక్కడ ఓడిపోతామోనని ఇప్పటి నుంచే భయం పట్టుకుందని అన్నారు. 15వ డివిజన్ రామలింగేశ్వర నగర్ ను దత్తత తీసుకున్నానని చెప్పిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు డివిజన్ అభివద్ధికి చేసింది శూన్యమన్నారు. 15వ డివిజన్ అభివద్ధిపై బహిరంగ చర్చకు వైసీపీ సిద్ధమని,అలాగే టిడిపి సిద్దమేనా అని సవాల్ విసిరారు.



'బెస్ట్ ఆగ్రోలైఫ్' ఉత్పత్తుల ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: అగ్రశ్రేణి ఇన్‌పుట్ ఉత్పత్తులలో ఒకటైన బెస్ట్ ఆగ్రోలైఫ్ ఆధ్వర్యంలో నూతన ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ ఇన్‌ఛార్జి రామ్ రాజు తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో వివరాలను తెలియచేశారు. వ్యవసాయ ఇన్‌పుట్‌ల ఉత్పత్తులలో పైరోక్సాసల్ఫోన్, ఏఐ ఫార్ములేషన్ పేరుతో నూతన ఉత్పత్తులను తీసుకువచ్చినట్లు తెలిపారు. బెస్ట్ ఆగ్రోలైఫ్ సంస్థ రెండు ఉత్పత్తులను తీసుకువచ్చిన మొదటి ఏకైక వ్యవసాయ రసాయన సంస్థగా అవతరించిందని తెలిపారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్ల ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సుహాసినిని కోరారు. ఈ సందర్భంగా పాత ప్రభుత్వ ఆసుపత్రిలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సుహాసిని మాట్లాడుతూ 104 వెహికల్ వచ్చిన సందర్భంలో ఆశ వర్కర్లు ఫొటోలు తీసుకురావాలని, సచివాలయాల్లో వెల్‌నెస్ సెంటర్లలో సంతకాలు పెట్టాలనేది, సాయంత్రం వరకు కూర్చోపెట్టాలని తాము ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదన్నారు. లెప్రసీ సర్వే, మేల్ వాలంటీర్లకు ఇవ్వాల్సిన డబ్బులు విషయమై సంబంధిత డిఎల్‌వో ఆఫీసర్ ఉషాతో మాట్లాడి వివరణ తీసుకున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన ఆదేశాలు వారం రోజుల్లో అందచేయనున్నట్లు తెలిపారు. ఇంద్రధనస్సు సర్వే దానిమీద కూడా ఆశాలకు సర్వే మెటీరియల్ కింది స్థాయిలో సక్రమంగా అందలేదని తెలియజేయగా సంబంధిత మెడికల్ ఆఫీసర్లకు బాధ్యత తీసుకుని ఆశాలకు అందించేలా చూస్తామని చెప్పారు. దీనిపై కమల మాట్లాడుతూ ఒకవేళ అందించకపోతే సర్వే ఆగిపోతుందన్నారు. ఆశ వర్కర్లకు ప్రభుత్వం ఫోన్ ఇచ్చేంత వరకు ఆన్‌లైన్ పనిచేయరన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆశా వర్కర్ల జిల్లా కోశాధికారి పి.శ్రీలక్ష్మి, నాయకులు ఇ.దుర్గాలక్ష్మి, ఎస్‌కె షహేనాబేగం, వై.అరుణ, సుజాత పాల్గొన్నారు.

'ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోండి '

ప్రజాశక్తి-గంపలగూడెం: ప్రభుత్వం పేద, మధ్యతరగతి వర్గాలకు అందిస్తున్న సదుపాయాలను అందుకొని సద్వినియోగం చేసుకోవాలని దుందిరాలపాడు సర్పంచ్ బంకా బాబురావు కోరారు. గురువారం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో బాబురావు మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించలేదన్నారు. ఎంపీడీవో వైపి రెడ్డి, విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావు లు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తాళ్లూరు వెంకటరావమ్మ, మాజీ ఎంపీటీసీ ఎం కష్ణయ్య, కార్యదర్శి విజయవర్ధన్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలుపై సర్పంచ్ నిరసన

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల మండలం పేరకలపాడు గ్రామంలో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ , గ్రామ సర్పంచ్ మన్నె సాత్విక మధ్య వివాదం చోటు చేసుకుంది. గ్రామంలో సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపికలో సచివాలయ సిబ్బంది పారదర్శకంగా వ్యవహరించకుండా పేదలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీ నాయకుల చెప్పినట్లు వ్యవహరిస్తూ కొందరిని వైసిపి కాదని, వారికి పథకాలు అందకుండా రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రస్తుత సంక్షేమ పథకాలు అమలు చేయటంలో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు అధికారులపై లేదన్నారు. కులం, మతం, ప్రాంతం చూడకుండా, అర్హతే ప్రామాణికంగా ధకాకాలు అమలు చేస్తున్నామన్నారు. ఉపాధి హామీ పథకం ఫీల్డ్ ఆఫీసర్‌ను నియమించాలని గ్రామ పంచాయతీ తీర్మానం చేసి అధికారులకు పంపి నాలుగు నెలలైనా ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఇప్పుడు హడావుడిగా పంచాయతీ సర్పంచ్ అభిప్రాయం లేకుండా ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. సర్పంచ్ ప్రమేయం లేకుండా ఫీల్డ్ ఆఫీసర్ ను నియమించటం పట్ల ఆమె ఎమ్మెల్సీ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.



నివాసయోగ్యమైన గృహాలను కేటాయించాలి : సిపిఎం



నిర్వాసితుల సమస్యలు తెలుసుకుంటున్న కాశీనాథ్

ప్రజాశక్తి-విజయవాడ

కృష్ణానది రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితులకు నివాసయోగ్యమైన గృహాలను కేటాయించాలని, లేనట్లయితే బాధిత ప్రజలతో కలిసి ఆందోళన చేయాల్సి వస్తోందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాద్ హెచ్చరించారు. కృష్ణలంక 20, 21 డివిజన్ల పరిధిలో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన బాధిత నిర్వాసితుల ఇబ్బందులు, వాటి పడుతున్న కష్టాలను సిపిఎం బృందానికి వివరించారు. కృష్ణలంక నుంచి తొలగించి, ఎక్కడో ఆర్‌ఆర్‌పేటలో ఇళ్లు కేటాయించారని, కానీ ఉండటానికి అనుకూలంగా లేవని బాధిత ప్రజలు సిపిఎం బృందం వద్ద తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ...రిటైనింగ్ వాల్ నిర్వాసితుల సమస్యలను తక్షణమే పరిష్కరించకుంటే ఆందోళన చేయాల్సి వస్తోందని హెచ్చరించారు. కృష్ణలంక 20, 21 డివిజన్ల పరిధిలో రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన బాధిత నివాసుల్లో 153 మందికి నగరపాలక సంస్థ ఆర్‌ఆర్ పేటలో కేటాయించిన ఇళు నివాసయోగ్యంగా లేవని బాధిత ప్రజలు వివరిస్తున్నారని అన్నారు. ఇప్పటికయినా బాధిత పేదలకు నివాసయోగ్యమైన గృహాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. వాంబేకాలనీ, జక్కంపూడి ఏరియాల్లో ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న జెఎన్ఎన్‌యుఆర్‌ఎం-బిఎస్‌యుపి స్కీమ్‌లో నిర్మించిన గృహాలను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు పి కృష్ణ, నాయకులు బి చిన్నారావు, కోరాడ రమణ, కె లక్ష్మీనారాయణ, ఎ లక్ష్మణకుమార్, కుమార్, గోపి, కోటి పాల్గొన్నారు.

మాణిక్యాలరావు కుటుంబాన్ని ఆదుకోవాలి

మునిసిపల్ వర్కర్ ఎం మాణిక్యాలరావు సంతాప సభ లబ్బీపేట వాటర్ ట్యాంక్ వద్ద గురువారం జరిగింది. ఈ సందర్భంగా మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాద్ మాట్లాడుతూ మునిసిపల్ కాంట్రాక్ట్ వర్కర్ మేడం మాణిక్యాలరావు మృతి బాధాకరమన్నారు. విఎంసి చేసిన తప్పిదం వల్లే కార్మికులు మృత్యువాత పడుతున్నారని అన్నారు. మాణిక్యాలరావు కుటుంబాన్ని విఎంసి అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్, నాయకులు నిమ్మల నరేంద్ర, వాటర్ సెక్షన్ రారాజు, డ్రైనేజీ జక్షన్ కమిటీ సూపర్వైజర్ తులసి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీపై వివరాలివ్వండి : టిడిపి

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ మండలంలో ఇళ్ల పట్టాల పంపిణీ పై పూర్తి వివరాలు తెలియజేయాలని టిడిపి ఆధ్వర్యంలో గురువారం నందిగామ తాసిల్దార్ ఎస్ నరసింహారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి, మండల కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ నందిగామ మండలంలో ఇళ్ల పట్టాల పంపిణీ పథకం కింద 2019 జూన్ నుంచి- 2023 మార్చి వరకు, సంవత్సరాల వారిగా ఎంతమందికి ఇళ్ల పట్టాల పంపిణీ చేశారు, వారి జాబితాను గ్రామాల వారీగా ఇవ్వాలని, మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద 2019 జూన్ నుంచి- 2023 మార్చి వరకు,జరిపిన పనులు వివరాలు కేటగిరీలు వారిగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అప్పు అడిగినందుకు దాడి

ప్రజాశక్తి -నందిగామ

తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేదని అడిగినందుకు ఉద్దేశపూర్వకంగా తల్లీకొడుకును ఆటోతో ఢీ కొట్టించి తీవ్రంగా గాయపరిచిన సంఘటన బుధవారం రాత్రి నందిగామ మండలం రాఘవపురం గ్రామంలో జరిగింది. రాఘవాపురం గ్రామానికి చెందిన కటారపు ఆశీస్సు, తల్లి వాణి బుధవారం రాత్రి గ్రామంలో వెళుతుండగా అదే గ్రామానికి చెందిన పెసరమల్లి ఇమ్మానుయేలు అతని తమ్ముడు ఎర్రబాబు ఆటోతో ఢీ కొట్టించి గాయపరిచారు. ఇమ్మానియేలుకు కటారపు ఆశీస్సులు మూడు వేల రూపాయలు అప్పుగా ఇచ్చాడు. డబ్బులు ఇవ్వాలని ఆశీస్సులు అడుగుతున్నా ఇమ్మానియేల్ ఇవ్వకుండా తప్పించు కుంటున్నాడు. దీంతో బుధవారం ఇద్దరి మధ్య వాగ్వివాదం జరిగింది. మద్యం మత్తులో ఇమ్మానుయేలు, ఎర్రబాబు ఆటో నడుపుతూ తల్లీకొడుకులను ఢీకొట్టి గాయపరిచారు. క్షతగాత్రులు నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కటారపు ఆశీస్సు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేటి నుంచి ఇంటింటికీ సర్వే

ప్రజాశక్తి-తిరువూరు

ఎన్నికల సంఘం అదేశాలు మేరకు ఓటర్ల జాబితా సమగ్ర పరిశీలనకు శుక్రవారం నుండి ఇంటింటి సర్వే చేపడుతున్నట్లు తిరువూ రు నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి, తహాశీల్దార్ సురేష్ బాబు తెలిపారు. గురువారం స్థానిక తన కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం అయన నిర్వహించారు. సర్వేలో తమ ఏజెంట్లను కూడా పంపవచ్చున్నారు. బిఎల్‌ఓలు ప్రతింటికెళ్లి అయింటిలోని ఓటర్ల వివరాలు అడిగినప్పుడు ఏమైనా అభ్యంతరాలుంటే తెలియజేయాలని సూచించారు.

డ్రెయిన్లలో పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి కోడూరు : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని అవనిగడ్డ నియోజకవర్గం శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. గురువారం లింగన్న కోడు, వన్ బి డ్రెయిన్ కోడు (సుమారు 12.5 కిలోమీటర్ల మేర) 32.5 లక్షల వ్యయంతో ఈడ్రెయిన్‌ల పూడిక తీత పనులకు పూజలు చేసి పనులను, శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు, ఉమ్మడి కష్ణ- గుంటూరు జిల్లాల రైతు విభాగం జోన్ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు, అధికారులు పలువురు రైతులు, రాజీకియపార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు మాట్లా డుతూ డ్రెయిన్లో పూడిక వల్ల చిన్నపాటి వర్షాలకు డ్రెయిన్లున్ పొంగిపొర్లి వరి సాగు భూములలో నీరు పోక రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, ముందస్తు చూపుతో ఈ పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, ఎంపీపీ వెంకట కుమారి, కోడూరు పిఎస్ఎస్ అధ్యక్షులు పరిసే మాధవరావు, ఉప సర్పంచ్ ఇంకొల్లు మురళీకష్ణ పాల్గొన్నారు.

టైలర్‌కు చేయూత

ప్రజాశక్తి-గుడివాడ : అసోసియేషన్ సభ్యులు కార్మికులు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకునేందుకు సహాయ సహకారాలు అందించాలని టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లంకపల్లి లాజర్ అన్నారు. గురువారం టైలరింగ్ వత్తి చేసుకుంటూ జీవనం సాగించే టైలరింగ్ అసోసియేషన్ సభ్యుడు చాంద్ భాష అనారోగ్యానికి గురికావడంతో అసోసియేషన్ సభ్యులు అర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ ఉపాధ్య క్షుడు చలపాక సత్యనారాయణ, కార్యదర్శి జె.శ్రీనివాసరావు, కోశాధికారి మంగరాజు, సహాయ కార్యదర్శి కొడాలి నరసింహారావు, గౌరవ సలహాదారు రసూల్ బేగ్ పాల్గొన్నారు.

పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలి : డిఇఒ



మాట్లాడుతున్న డిఇఒ తాహెరా సుల్తానా

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : పాటశాలల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు పై నూతనంగా నియమింప బడిన మండల విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా విద్య శాఖాధికారి తాహెరా సుల్తానా సూచించారు.నూతనంగా నియమించబడిన ఎంఈఓ 1 మరియు ఎంఈఓ 2ల కొరకు ఒక రోజు ఓరియంటేషన్ కార్యక్రమం గురువారం జిల్లా విద్యాశాఖ కార్యాలయ సమావేశ హాలులో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లా డుతూ జివిఆర్ గురించి పాఠశాలకు సంబంధించిన తనిఖీ సమయములో తీసుకోవలసిన చర్యలు, చేయవలసిన సూచనలు, యాప్ ల గురించి, మధ్యాహ్న భోజనం గురించి, జీవీకే కిట్లు మొదలగునవి ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో తీసుకోవాల్సిన మెలకువలు, అవలంబించవలసిన పద్ధతులను తెలియజేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వి. పార్వతి, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అధికారి, ఝాన్సీ లక్ష్మి డి ఎల్ డి ఓ, సుబ్బారావు, సమగ్ర శిక్ష ఏపీసి ఏ.శ్రీనివాసరావు, డివైఈవో యు వి సుబ్బారావు సెక్టోరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం రోటరీ క్లబ్ నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-గన్నవరం : మానవాళికి భవిష్యత్తుపై ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే దిశగా రోటరీ సభ్యులు కషి చేయాలని రోటరీ పి.డి.జి డాక్టర్ శ్యామ్ మొవ్వ పిలుపు నిచ్చారు. గన్నవరం రోటరీ క్లబ్ నూతన అధ్యక్షునిగా జాస్తి విజయ భూషణ్ కుమార్, కార్యదర్శిగా నర్రా సీతారామారావు లను, నూతన కార్యవర్గ సభ్యులను 2023-24 సంవత్సరానికి గాను ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం రాత్రి రోటరీ క్లబ్ లో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ శ్యామ్ మొవ్వ రోటరీ ఇంటర్నేషనల్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాలను తమ శక్తి మేర నిర్వహించాలని నూతనంగా రోటరీ సభ్యత్వాన్ని పొందిన వారికి సూచించారు. అసిస్టెంట్ గవర్నర్ ఏ.జి. పార్థసారథి పూర్వాధ్యక్షులు చిమటా రామారావు కార్యదర్శి ద్రోణవల్లి నాగేశ్వరరావు లు తమ తమ సేవా కాలంలో క్లబ్ నడిపిన రీతిని ప్రశంసించారు. సీనియర్ రొటేరియన్లు చింతపల్లి సీతారామయ్య,గన్నె వెంకట్రావు, కాసర్నేని బాబురావు,టి ఎస్ ఆర్ కే ప్రసాద్, డాక్టర్ పి.వి.ఆర్.కిషోర్ జి.సురేష్, జి.వి.రవిబాబు, రొటేరియన్లు చింతపల్లి సీతారామయ్య, డాక్టర్ వై నరసింహారావు డాక్టర్ ఏకాంబరేశ్వర రావు లకు సేవా సత్కారం నిర్వహించారు. కార్యక్రమానికి గొల్లనపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.ఎస్. జగదీశ్వరరావు సంధాన కర్తగా వ్యవహరించారు.

పాఠశాలకు బీరువాలు వితరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : బ్యాంక్ ఆఫ్ బరోడా వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా, గుడివాడ శాఖవారు సామాజిక బాధ్యతలో భాగంగా సింగలూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రెండు బీరువాలు గురువారం అందచేశారు. బ్యాంక్ మేనేజర్ కుమారస్వామి, బ్యాంక్ అధికారి శ్రీకాంత్, ఉపాధ్యాయురాలు ప్రత్యూష, విద్యార్థినీవిద్యార్థులు, భాగ్యవిధాత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బండారు శ్యామ్ కుమార్, ఉపసర్పంచ్ నందం శ్రీనివాసరావు, ఉద్దంటి నాగమల్లేశ్వరరావు, మాచర్ల రమణయ్య తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.




వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

160 కిలోల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి-గన్నవరం : ఉంగుటూరు మండలం పొట్టిపాడు టోల్ గేట్ వద్ద వాహనాల తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడింది. దీనికి సంబంధించి గన్నవరం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్‌లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్), డీఎస్ఇఒ హరిబాబు గురువారం విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. అనకాపల్లి నుండి మహారాష్ట్రకు ఇన్నోవా కారులో తరలిస్తున్న 160 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని, గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి కారు కూడా సీజ్ చేసినట్లు తెలిపారు. పట్టుబడిన వ్యక్తులు మహారాష్ట్రకు చెందిన షేక్ షేరు సాధిక్, మనోజ్ అమ్బాదాస్ కంబాలేగా గుర్తించామన్నారు. గంజాయి తరలింపులో మరికొందరు ఉన్నట్లు గుర్తించారు. వారిని కూడా అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరుస్తామన్నారు.

వేధింపుల కేసులో యువకుడి అరెస్టు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : బాలికను వేధింపుల కేసులో యువకుడిని అరెస్టు చేసినట్లు ఇంఛార్జి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ తెలిపారు. తనను మోహనకృష్ణ అనే యువకుడు వేధిస్తున్నట్లు స్థానిక అరుణోదయ కాలనీకి చెందిన బాలిక ఫిర్యాదు చేరకు ఫోక్సోయాక్ట్ కింద కేసు నమోదు చేసి యువకుడిని అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. ఇరువురికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపామని తెలిపారు. అయితే బాలిక తల్లిపై యువకుడు దాడి చేయడంతో యువకుడితో పాటు దాడికి సహకరించిన వారిపై కేసు నమోదు చేశామన్నారు. సంఘటనపై నిజ నిజాలు తెలుసుకోకుండా వ్యక్తి గత స్వలాభం కోసం తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఇరువర్గాలను రెచ్చకొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు బాధిత బాలిక కుటుంబాన్ని పరా మర్శించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లా డుతూ దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ ఖాజా, ఇలియాస్ పాషా, అబ్దుల్ అజీమ్, భాజాని, ఫిరోజ్, ఫయుం, సలీం, ఖదీర్, ఖలీల్, పార్టీ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

బంధువులకు మతిస్థితిమితం లేని వ్యక్తి అప్పగింత

ప్రజాశక్తి-చల్లపల్లి : కర్ణాటక రాష్ట్రం గుల్బర్గాకు చెందిన మతిస్థిమితం లేని యువకుడిని వారి బంధువులకు అప్ప గించిన ఘటన గురు వారం జరిగింది. గుల్బ ర్గాకు చెందిన మతిస్థి మితం లేని వ్యక్తి చల్లపల్లి రాగా గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త చిరకాల సురేష్ గమనించి ఆరా తీయగా తన వివరాలు, కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్లు ఇచ్చాడు. దీంతో చల్లపల్లి ఎస్ఐ సీహెచ్ చినబాబుకు సమాచారం అందచేశాడు. ఎస్ఐ చినబాబు యువకుడిని ఆశ్రమంలో సంరక్షించారు. గుల్బర్గా నుంచి వచ్చిన బంధువులకు ఆ యువకుడిని అప్పగించారు. మతిస్థిమితం లేని వ్యక్తి పట్ల బాధ్యతగా వ్యవహరించి సహకారం అందించిన సురేష్ బాబును ఎస్ఐ చినబాబును ఘనంగా సత్కరించారు.



గ్రామ రెవెన్యూ సేవకుల నిరసన దీక్ష


గన్నవరంలో...


ఉయ్యూరులో..


పామర్రులో...


మచిలీపట్నంరూరల్‌లో...


పమిడిముక్కలలో...

ప్రజాశక్తి-ఉయ్యూరు : వేతన సవరణ చేయాలని, రద్దు చేసిన డిఎ పునరుద్ధరించాలని అపరిష్కృతంగా ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలని గ్రామ రెవెన్యూ సేవకులు మండల రెవెన్యూ కార్యాలయం ముందు నిరసన దీక్ష నిర్వహించారు. నిరసన దీక్ష గ్రామ రెవెన్యూ సేవకులు చేపట్టారు. మండల రెవెన్యూ అధికారి కే మస్తాన్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. గ్రామ సేవకుల డిమాండ్ల సాధనకై సంఘీభావంగా సిఐటియు మండల కార్యదర్శి సజ్జ బాలగంగాధర తిలక్, ఐద్వా మండల కార్యదర్శి కీర్తి, మండల బిజెపి అధ్యక్షులు కొండపల్లి రాజు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల గ్రామ సేవకుల సంఘం అధ్యక్షుడు డి ఏడుకొండలు జె సులేమాన్ రాజు కె రాజేష్ సిహెచ్ జ్యోతి కాటూరు వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం గన్నవరం మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద వీఆర్ఏలు నిరసన తెలిపారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వీఆర్ఏల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చౌటపల్లి. రవి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయకపోగా డిఎ రికవరీ చేయటం అన్యాయమని ఖండించారు. నామినిలుగా పనిచేస్తున్న వారందరినీ వీఆర్ఏలుగా నియమించాలని, అర్హులైన వీఆర్ఏలకు వీఆర్వో ,అటెండర్, వాచ్మెన్ ప్రమోషన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు. వెంకటరత్నం మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయలేదని విమర్శించారు. సిఐటియు గన్నవరం మండల కార్యదర్శి కళ్ళ .వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డిఏ రికవరీ ఆపాలని, వీఆర్ఏలు ఐక్యంగా రాబోయే కాలంలో పోరాటం ఉదతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గన్నవరం మండల ఉపాధ్యక్షులు బెజవాడ తాతబ్బాయి, వీఆర్ఏల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గుండాల .రామకష్ణ ,ఎం .పూర్ణచంద్రరావు మరియు మాతంగి .ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు. **పామర్రు :** పామర్రు ఎమ్మార్వో కార్యాలయం వద్ద మండలంలోని విఆర్వోలు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుఒడుగు గంగాధర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం చిత్తశుద్ధితో విఆర్ఎల సమస్యలను పరిష్కరించాలన్నారు. వీఆర్ఎల పోరాటానికి సిఐటియు పామర్రు మండల అధ్యక్షులు ఐ రాజు. కెవిపిఎస్ నాయకులు ఏం విల్సన్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పామర్రు మండలం వీఆర్ఏ సంఘం అధ్యక్షుడు బాబ్జి, కార్యదర్శి చాట్ల రమేష్, డి ప్రభాకర్ రావు, ఎస్ పద్మజారాణి, డి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ :** విఆర్ఎ ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద విఅర్ఏలు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటియు నగర కార్యదర్శి సీ హెచ్ జయరావు మాట్లాడుతూ విఆర్ఏల ప్రధాన డిమాండ్ అయిన పే స్కేలు అమలుచేయాలని, నామీనులుగా పనిచేస్తున్న వారందరిని విఆర్ఎలుగా నియమించాలన్నారు. అనంతరం తహసిల్దార్ శ్రీ విద్యకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పి. వీరరాఘవులు, ప్రసన్న, శివార్జున, వెంకన్న, శివరాం ప్రసాద్, ప్రియదర్శిని, వసుధ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** వీఆర్ఏ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు గంగాధర అన్నారు. గురువారం పమిడిముక్కల మండలంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద విఆర్ఒలు నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

పాఠ్య పుస్తకాలు, యూనిఫాం ఇవ్వాలి : ఎస్‌ఎఫ్ఐ

ప్రజాశక్తి-చందర్లపాడు: జూనియర్ కళాశాల, పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం ఇవ్వాలని చందర్లపాడు ఎంఇఒకు



ఎస్ఎఫ్ఐ నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు గోపి నాయక్ మాట్లాడుతూ స్కూల్ ప్రారంభించి నెల రోజులు అవుతున్నా ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో టెక్స్ట్ బుక్స్ విద్యార్థులకు అందలేదన్నారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి టెస్ట్ బుక్స్ యూనిఫామ్ అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు సుధీర్‌కు సన్మానం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: మండల పరిధిలోని ముళ్లపాడు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న సుధీర్ విజయవాడ ఎంఈఓ గా ప్రమోషన్ పొందిన సందర్భంగా గురువారం పాఠశాల ఆవరణలో గ్రామ సర్పంచ్ గుడిపాటి లావణ్య ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నాగమణి, ఎంపీపీ గాంధీ, మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, సొసైటీ అధ్యక్షులు గూడపాటి రవికుమార్ పాల్గొన్నారు.

కల్యాణ మండపానికి నిధులు మంజూరు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి వారి దేవస్థానం(పెద్ద శివాలయం) నందు నూతన కల్యాణ మండపం నిర్మాణం నిమిత్తం రాష్ట్ర దేవాదాయ శాఖ నుండి సిజిఎఫ్ నిధుల క్రింద 60 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. దానిలో భాగంగా తమ వంతు సహకారంగా ఎమ్మెల్యే సామినేని ఉదయభాను లక్ష రూపాయలు తొలి విరాళంగా ప్రకటించి అందజేశారు. ఈ సందర్భంగా లక్ష రూపాయల చెక్కును పెద్ద శివాలయం చైర్మన్ గెల్ల పూర్ణచంద్రరావు, ఈవో జయప్రకాష్‌బాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాస్, రంగాపురం నరసింహారావు, శ్రీను ఆలయ కమిటీ సభ్యులు కర్నాటి శ్రీనివాసరావు, సంగిశెట్టి శ్రీరంగమ్మ, పల్లబోతుల గీతా విశాలాక్షి, అర్చకులు పల్లెకోన కేశవ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర సొసైటీకి రూ.30 లక్షలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: వడ్డెర సొసైటీని రిజిస్టర్ చేయించుకొని గత ఎనిమిది సంవత్సరాలుగా అందులో సభ్యులుగా కొనసాగుతున్న 30 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున 30 లక్షల రూపాయలను ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అందజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఉదయభాను స్వగృహంలో సామినేని ఉదయభానుని వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు, లబ్ధిదారులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ అమ్మిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ట్రస్ట్ చైర్మన్ మారెళ్ళ పుల్లారెడ్డి, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, మండలఅధ్యక్షులు వూట్ల నాగేశ్వరరావు, మండవ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తమ్మిశెట్టి సోమయ్య పాల్గొన్నారు.

ఊర చెరువు అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఊర చెరువు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సామినేని ఉదయభాను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని స్థానిక చెరువు బజార్ నందు 3 కోట్ల రూపాయలతో జరుగుతున్న చెరువు అభివద్ధి పనులను పర్యవేక్షించారు. అనంతరం ఉదయబాను మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రముఖ పర్యాటక కేంద్రంగా జగ్గయ్యపేట చెరువును అభివద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్, ఎస్టి విభాగం అధ్యక్షులు బద్దు నాయక్, కౌన్సిలర్లు తన్నీరు నాగేంద్ర పాల్గొన్నారు.

నాగరత్నం కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ నియోజకవర్గ మొదటి తరం ఎమ్మార్పీఎస్ నాయకురాలు, మున్సిపల్ వైస్ చైర్మన్ మాడుగుల నాగరత్నమ్మ మరణించడంతో ఆమె కుటుంబ స భ్యులను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గురువారం పరామర్శించారు. మాడుగుల నాగరత్నమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మున్సిపల్ కార్మికులందరూ సంఘటితంగా పోరాడితే ఏ సమస్యనైనా పరిష్కరించుకోవచ్చని సిఐటియు మండల అధ్యక్షురాలు సోమోజు నాగమణి అన్నారు. పట్టణంలోని పాత మున్సిపల్ సెంటర్ నందు మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ మరియు ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలను గురువారం నాగమణి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ మున్సిపల్ ఆప్కాస్ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేయాలని, క్లాప్ డ్రైవర్లకు 18500 ఇవ్వాలని కోరుతూ రిలే నిరాహార దీక్షలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, నాయకులు ఎస్ రామనాథం, ప్రజాసంఘాల నాయకులు కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, శేషు, కార్మికులు పార ఎలకమ్మ, కంది రంగమ్మ, భక్తుల రోసమ్మ, కత్తులు నాగులు, మరియమ్మ, రమణ, శ్రీదేవి, తమ్మిశెట్టి గురవమ్మ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు నగర పంచాయతీ కార్యాయం ముందు పారిశుధ్య కార్మికులు చేపట్టిన రిలే నిరహార దీక్షను సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎన్ సిహెచ్.శ్రీనివాస్ ప్రాంభించారు. ఏపి మున్సి పల్ వర్కర్స్ అండ్ ఎంప్లా యిస్ యూనియన్ (సిటిఐయు) ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలో వర్షం సైతం లెక్క చేయ కుం డా కార్మికులు పాల్గొనడం అభినందనీయమని శ్రీనివాస్ అన్నారు. సమస్యలను పరిష్కరించమని పారిశుధ్య కార్మికులు ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు అనేకసార్లు అర్జీలు ఇచ్చినా పరిష్కరించకపోవటంతో ఈ ఆందోళన చేయాల్సి వచ్చిందని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు అధికా రంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికు లందరినీ పర్మినెంట్ చేస్తానని చెప్పి నేడు పర్మినెంట్ చేయకుండా మాట తప్పారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్‌వి భద్రం, ఆకుల రవి, పంతంగి శ్రీనివాసరావు, యూనియన్ నాయకులు ఎం.సురేష్, నాగరాజు, సామ్రాజ్యం, కృష్ణవేణి, విజయమ్మ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** సిఐటియు ఆధ్వర్యంలో నందిగామలో మున్సిపల్ పారిశుధ్య





కార్మికులు నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సలికేటి నరేష్, దాసవరపు సైదా, పుట్ట మాణిక్యం, రమేష్, గరికపాటి ప్రసాద్, రూతుమ్మ, బేబీ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

సెమిస్టర్-2 పాఠ్య పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విద్యార్థులకు సకాలంలో పాఠ్య పుస్తకాలు అందేలా చర్యలు చేపట్టాలని, పాఠ్య పుస్తకాల కొరత వల్ల విద్యార్థులు చదువుకు ఎలాంటి ఆటంకం కలగకూడదని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ అధికారులను ఆదేశించారు. గురువారం కృష్ణా జిల్లా పెనమలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెమిస్టర్ -2 పాఠ్య పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఆ పాఠశాల ఉపాధ్యాయులకు సెమిస్టర్-2 పుస్తకాల బండిళ్లను ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ స్వయంగా అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండీయూ (మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్) వాహనం ద్వారా పాఠశాలలకు అందించడం వల్ల ప్రధానోపాధ్యాయులకు ఆర్థిక భారం లేకుండా సకాలంలో విద్యార్థుల చేతుల్లోకి పుస్తకాలు చేరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠ్యపుస్తకాల ప్రచురణ, ముద్రణల సంచాలకులు రవీంద్రనాథ్ రెడ్డి , విజయవాడ పాఠ్య పుస్తకాల డిపో మేనేజర్ ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయురాలు వై దుర్గాభవాని, మండల విద్యాశాఖాధికారి శేషగిరిరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మైలవరం

ఎ.కొండూరు మండలం కష్ణారావు పాలెం గ్యమా తండాకు చెందిన జరబల గోవింద నాయక్ నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి. గోవింద నాయక్ కాన్పూర్‌లో ఐఐటీలో ర్యాంకు సాధించి సీట్ సంపాదించాడు. ఈ నెల 24వ తేదీన కాన్పూర్ వెళ్లి రిపోర్ట్ చేయాల్సి ఉంది. ఆర్థిక స్తోమత లేని కారణంగా ఇబ్బంది పడుతున్నాడు. విషయం తెలుసుకున్న మైలవరం ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల ఏరియా సంఘం అధ్యక్షులు నాగిరెడ్డి, కార్యదర్శి పి కష్ణారావు, కోశాధికారి టి వెంకటేశ్వరరావు, తిరుమల శెట్టి సురేష్ తదితరులు స్పందించి 25 వేల రూపాయలను గురువారం గోవింద నాయక్‌కు స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో అందజేశారు.

తోలుకోడు సొసైటీ అధ్యక్షుడిగా జగదీష్

ప్రజాశక్తి-మైలవరం

మండలంలోని తోలుకోడు పిఎసిఎస్ అధ్యక్షుడిగా కమ్మదన జగదీష్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమ మే ప్రభుత్వ ధ్యేయమని పార్టీలకతీతంగా రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురు జగదీష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇంకొల్లు చంటి పాల్గొన్నారు.

రాములమ్మ మృతికి సంతాపం

ప్రజాశక్తి-వత్సవాయి: మండలంలోని మంగోల్లు గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతిపరురాలు గోగుల రాములమ్మ (70) అనారోగ్యంతో గురువారం మృతిచెందింది. ముఠా కార్మికురాలుగా ఉంటూ సిపిఎం అభివృద్ధికి చురుకైన పాత్ర పోషించిందని నాయకులు తెలిపారు. సిపిఎం సీనియర్ సభ్యులు దేవినేని లక్ష్మీనారాయణ, నెల్లూరు మాధవరావు, ఎస్కే నబీ సాహెబ్, ఏలూరి జగ్గయ్య, దేవినేని రామ్మూర్తి, కుర్ర కోటయ్య తదితరులు రాములమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

2న వికలాంగుల సమస్యలపై చలో ఢిల్లీ

ప్రజాశక్తి-తిరువూరు: వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని ఆగస్టు 2న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమ వాల్ పోస్టర్లను వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తీగల ఆంజనేయులు అధ్వర్యంలో గురువారం తిరువూరులో విడుదల చేశారు. అఖిలభారత వికలాం గుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని, కేంద్ర మంత్రులను కలిసి దివ్యాంగులకు సంక్షేమ పథకాలు అమలు, సమస్యలపై చర్చించనున్నట్లు ఆంజనేయులు తెలిపారు. చట్ట సభలలో పార్లమెంట్ వరకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని, రూ.10 వేలు పెన్షన్ ఇవ్వాలని, బ్యాంక్‌లతో సంబంధం లేకుండా లోన్లు మంజూరు చేయాలని, అంత్యోదయ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ రాముడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ప్రతి ఇంటికీ కుళాయి : ఉదయభాను

ప్రజాశక్తి-వత్సవాయి: పల్లెల్లో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. వత్సవాయి మండలంలో పెంట్యాల వారి గూడెంలో జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి రక్షిత మంచినీటి కుళాయి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 50 లక్షల రూపాయలతో మూడు కిలోమీటర్ల మేర పైపులైను వేసి ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ వడ్డే పరమయ్య, ఉప సర్పంచ్ మండి రమాదేవి, ఎంపీపీ కొలుసు రమాదేవి, జడ్పిటిసి యేసుపోగు దేవమని, వైస్ ఎంపీపీ కాటేపల్లి రామలక్ష్మి, చేనేత విభాగం అధ్యక్షులు పెంటి శ్రీనివాస్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బాలు వీరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మండి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సొసైటీ భవనం ప్రారంభం

మండలంలోని పొలంపల్లి గ్రామంలో రూ.75 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, వెల్నెస్ సెంటర్, రైతు భరోసా కేంద్రం, రూ.32 లక్షల రూపాయలతో నిర్మించిన సొసైటీ భవనాన్ని ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గ్రామ సొసైటీ అధ్యక్షులు, వైసిపి నాయకులు కాటేపల్లి రవికుమార్ నిధులు రాకపోయినా భవనాలను నిర్మించారని ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కేడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, గ్రామ సర్పంచులు మాడుగుల లాజర్, వడ్డేపరమయ్య, ఎంపీపీ కొలుసు రమాదేవి, వైస్ ఎంపీపీ కాటేపల్లి రామలక్ష్మి, జడ్పిటిసి యేసుపోగు దేవమని, పోలంపల్లి సొసైటీ అధ్యక్షులు కాటేపల్లి రవి కుమార్, మంగోల్లు సొసైటీ అధ్యక్షులు సామినేని లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచులు కాటేపల్లి పుల్లయ్య, గుత్తా శంకర్రావు



తదితరులు పాల్గొన్నారు.

మునేటి కాలువకు నీరు విడుదల

మండలంలోని పోలంపల్లి గ్రామంలో రైతుల సాగునీటి అవసరాలకు మున్నేరు డ్యాం నుండి మున్నేరు ప్రధాన కాలువకు స్థానిక రైతులతో కలిసి ఎమ్మెల్యే నీటిని విడుదల చేశారు. వత్సవాయి, పెనుగంచిప్రోలు, నందిగామ మండలాల్లోని 29 గ్రామాల్లో సుమారు 20 వేల ఎకరాలకు ఈ నీటిని అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాడుగుల లాజర్, ఎంపీపీ కొలుసు రమాదేవి, వైస్ ఎంపీపీ కాటేపల్లి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



రక్తహీనత నివారణకు చర్యలు చేపట్టాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో రక్తహీనత నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, కిశోర బాలికలు, గర్భిణీ స్త్రీలకు తగిన పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్.జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ లోని తన చాంబరు నుంచి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ జిల్లాలోని సంబంధిత శాఖాధికారులకు పలు సూచనలు చేశారు. 10-19 మధ్య వయసు గల 92 మంది కిశోర బాలికలు తీవ్రమైన రక్తహీనత (అనీమియా)తో బాధపడుతున్నారని, వారికి అవసరమైన ఐరన్ మాత్రలతో పాటు పోషకాహారాన్ని అందించా లన్నారు. పాఠశాలలు పున ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు క్రమం తప్పకుండా రక్త పరీక్షలు నిర్వహించి రక్తహీనత బాధితులకు ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలను అందించాలన్నారు. దీన్ని వైద్య, విద్య శాఖాధికారులు నిత్యం పర్యవేక్షించాలని చెప్పారు. రీసర్వేకు సంబంధించి ఫైనల్ ఆర్ఓఆర్ తో పాటు స్టోన్ ప్లాంటేషన్ ఏకకాలంలో జరుగుతూ ఉండాలని, రెండవ దశలో జరుగుతున్న రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని చెప్పారు. ప్రాధాన్యత భవనాలైన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, డాక్టర్ వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాల పూర్తికి తగిన చర్యలు తీసుకోవాలని, అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో విద్య, వైద్య శాఖల జిల్లా అధికారులు తాహెర సుల్తానా, డాక్టర్ జి గీతాబాయి, ఐసిడిఎస్ పీడీ సువర్ణ, డ్వామా పిడి జీవీ సూర్యనారాయణ, కెఆర్ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శివ నారాయణరెడ్డి, జిల్లా పరిశ్రమల జీఎం ఆర్.వెంకట్రావు పాల్గొన్నారు.

సివిల్స్, గ్రూపు పరీక్షల ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సి, ఎస్టీ, ఇతర వర్గాలకు చెందిన అర్హులైన నిరుద్యోగ గ్రాడ్యుయేట్లందరికి సివిల్ సర్వీసెస్, గ్రూప్-1 పరీక్షలకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ షాహిద్ బాబు షేక్ తెలిపారు. విశాఖపట్నంలో యూపీఎస్సీ వారు నిర్వహించు సివిల్ సర్వీసెస్ పరీక్షలకు, విజయవాడలో ఏపీపీఎస్సీ వారు నిర్వహించే గ్రూప్ వన్ కు తిరుపతిలో ఏపీపీఎస్సీ వారు నిర్వహించు గ్రూప్ 2 పరీక్షలకు శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. గ్రూప్ పోటీ పరీక్షల కొరకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ తీసుకొనుటకు ఆసక్తి మరియు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనుటకు http://apstdc.apcfss.in వెబ్ సైట్ లో అవకాశం కల్పించామన్నారు. దరఖాస్తుదారు యొక్క కుటుంబ వార్షిక ఆదాయ పరిమితి రూ 6 లక్షల లోపు ఉండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభ్యర్థులై ఉండాలన్నారు. మరియు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థుల ఎంపిక కొరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు. కావున అర్హత కలిగిన అభ్యర్థులందరూ ఆగస్టు5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

పలువురు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం మల్లవోలు పంచాయతీలోని ముదిరాజ్ పాలెం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఇతర పార్టీల నుండి 60 మంది యువకులు బుధవారం టిడిపి లో చేరారు.ఈ సందర్భంగా పెడన నియోజకవర్గం టిడిపి ఇంచార్జి కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తమ భవిష్యత్తు గ్యారంటీ తెలుగుదేశంతోనే సాధ్యమని గడిచిన నాలుగేళ్లలో రాష్ట్రంలో అటవీక అరాచక విధ్వంసకర పాలన కొనసాగుతుందన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని అన్నారు.

కాల్వ పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత, టిడిపి నాయకులు వెనిగండ్ల రాము సహకారంతో ప్రొక్లెయినర్ ఏర్పాటుచేసి మొండి కాలువ పూడిక తీత పనులు గురువారం ప్రారంభించారు. మండలంలోని పోలిమెట్ల, కుచికాయలపూడి, అంగలూరు, 6 గ్రామాల పరిధి లోని 1200 ఎకరాల రైతులకు సాగునీరు చేరెందుకు ఉపయోగపడుతుంది. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యంతో దక్షిణ భారతదేశం ధన్యాగారమైన కృష్ణాజిల్లా రైతులు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం అసమర్థత వల్ల వనరులు ఉన్న రైతులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. గుడివాడ నియోజకవర్గం లో గుర్రపు డెక్క, తూడుతో పూడుకుపోయిన కాలువలను ప్రొక్లైనర్ ద్వారా పూడికతీత పనులు ఉచితంగా చేయించి రైతులకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ రైతులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న వెనిగండ్ల రాము

హరితహారానికి రెడ్‌క్రాస్ చేయూత



ప్రజాశక్తి-చల్లపల్లి : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణాజిల్లా శాఖ అధ్యక్షుడు తోట సత్యశ్రీరంగ బాలాజీ తెలిపారు. స్వచ్ఛ చల్లపల్లి ఆధ్వర్యంలో జాతీయ రహదారికి హరితహారం కార్యక్రమానికి చేయూతగా రెడ్ క్రాస్ చల్లపల్లి సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం చల్లపల్లిలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ స్వచ్ఛ చల్లపల్లి ఆధ్వర్యంలో జరుగుతున్న స్వచ్ఛ కార్యక్రమాలు, పర్యావరణ హితంగా మొక్కలు నాటి సంరక్షించే విధానం ఆదర్శనీయమన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలనీ, మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. చల్లపల్లి తహసీల్దార్ కె.గోపాలకృష్ణ, రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి భవిరి శంకరనాద్, కోశాధికారి కొండపల్లి రాం బాలాజీలతో కలిసి జిల్లా చైర్మన్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ చల్లపల్లి సారధి డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్, చల్లపల్లి సబ్ బ్రాంచ్ చైర్మన్ నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, వైస్ చైర్మన్ పేరం మధుసూధనరెడ్డి, కోశాధికారి ఎండి. ఎకె.జిలానీ, సభ్యులు ఘంటసాల కృష్ణమోహన్ పాల్గొన్నారు. హైవేకు ఇరువైపులా నాటేందుకు చల్లపల్లి రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ తరపున 100 పారిజాతం మొక్కలను స్వచ్ఛ చల్లపల్లి సారధి డాక్టర్ డిఆర్ కె. ప్రసాద్ కు అందచేశారు.

పశువ్యాధుల పట్ల అవగాహన కల్పించాలి



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : వర్షాకాలంలో పశువులకు సోకే వ్యాధులపై పశు పోషకులకు అవగాహన కల్పించాలని కృష్ణా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎం ఎస్ ఎ. దివాకర్ తెలిపారు. స్థానిక డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లాలోని 25 మండలాల్లో పనిచేస్తున్న వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ లకు నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకం ద్వారా పశువైద్యులకు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ఆర్బికే రైతు భరోసా కేంద్రాల్లో పశు పోషకులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు అవగాహన కల్పించాలని కోరారు. గేదెలు ఆవులకు గొంతు వాపు వ్యాధి రాకుండా అన్ని పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయాలని చూపించారు. గొర్రెలు, మేకలకు చిటిక వ్యాధి మరియు నీలి నాలుక వ్యాధి రాకుండా టీకాలు వేయాలన్నారు. 3 నెలల నుండి 8 నెలల మధ్య వయస్సు ఉన్న దూడలన్నీటికి బ్రూ సెల్లో సిస్ వ్యాధి రాకుండా టీకాలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిడి జనార్ధన్ రావు, హనుమంతరావు పాల్గొన్నారు.

విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. ఆర్.కృష్ణయ్య

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : గిరిజనులంతా విద్య ద్వారా అభివృద్ధి సాధించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కె.వి. ఆర్.కృష్ణయ్య తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ , కృష్ణ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్వర్యంలో గురువారం స్థానిక 28 వ వార్డులోని అమత పురం గిరిజన యానాది కాలనీ నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కె.వి. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేస్కుంటూ ఆర్థికంగా పురోగతి సాధించాలన్నారు. యానాది కుటుంబాలు తమ పిల్లలకు విద్య ను సక్రమంగా అందించాలని, గిరిజనులకు ప్రభుత్వ పథకాలు అందేలా సచివాలయ సిబ్బంది కృషి చేయాలని అన్నారు. 18 సం నిండిన పిల్లలకు మాత్రమే వివాహం జరిపించాలని, ఈ మేరకు బాల్య వివాహాలు చేయమని పెద్దలతో ప్రతిజ్ఞ చేయించారు. ఉచిత న్యాయ సహాయానికి తమ కార్యాలయం, వాలంటీర్లు అందుబాటులో ఉంటారని, అవసరం మేరకు సంప్రదించాల్సిందిగా కోరారు. జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి ముదిగొండ ఫణి



ధూర్జటి మాట్లాడుతూ ప్రత్యేక కార్యాచరణ ద్వారా రెవెన్యు సిబ్బంది సహకారం తో అన్ని ధ్రువ పత్రాల జారీకి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కాలనీలో గహాల మరమత్తులకు అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు సిహెచ్ మునలయ్య న్యాయ సేవాధికార సంస్థ సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మహమ్మద్ సాహెబ్, ఇనగుదురు స్టేషన్ ఎస్ ఐ, మాణిక్యమ్మ, పారాలీగల్ వాలంటీర్ విజయమ్మ, స్థానిక గిరిజన నాయకులు ముక్తేశ్వర రావు , కోనేటి సుబ్బారావు, సైకం రమేష్ , నాగలక్ష్మీ, సచివాలయ సిబ్బంది, గిరిజనులు పాల్గొన్నారు.

రేపు ప్రత్యేక లోక్ అదాలత్

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్, అరుణ సారిక

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఈనెల 22వ తేదీన ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలతో పాటు ఏలూరు జిల్లాలోని నూజివీడు, కైకలూరు కోర్టుల పరిధిలో ఈ ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మోటార్ యాక్సిడెంట్ కేసులు, భూసేకరణ అంశాలలోని కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కనుక కక్షిదారులు తమ లాయర్లను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



రక్తదానం చేస్తున్న దృశ్యం

కృష్ణా వర్సిటీలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ : కృష్ణా యూనివర్సిటీ ఎన్సీసీ విభాగం కృష్ణా జిల్లా రెడ్ క్రాస్ భాగస్వామ్యంలో గురువారం రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ రక్త దాన శిబిరం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ జి. జ్ఞానమణి మాట్లాడుతూ రక్త దానం అన్ని దానాలలో కెల్లా గొప్పదని, రక్త దాతలను ప్రాణ దాతలుగా అభివర్ణించారు. విద్యార్థులు కేవలం వారి చదువుకే పరిమితం అవ్వకుండా ఇలాంటి సమాజ హితమయిన కార్యక్రమాలలో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఎన్సీసీ విభాగపు అధికారి డాక్టర్ డి. రామశేఖరరెడ్డి మాట్లాడుతూ రక్త దాన శిబిరంలో ఎనభై మంది విద్యార్థులు పాల్గొని రక్త దానం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బాలాజీ, సెక్రటరీ బి. శంకరనాథ్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, రసాయన శాస్త్ర అధ్యాపకులు జి. రవి, కె. సీతాలు తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌డి ప్రదానం



ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా యూనివర్సిటీలో బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో మధులత వీరపనేనికి 'హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ప్రాక్టీసెస్ ఇన్ సెలెక్ట్ పబ్లిక్ అండ్ ప్రైవేట్ బ్యాంక్స్ - ఎ కంపేరిటివ్ స్టడీ' అనే అంశం పై జరిపిన పరిశోధనకుగాను పి. హెచ్. డి పట్టాను యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ జి. జ్ఞానమణి చేతుల మీదుగా గురువారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పిహెచ్‌డి పట్టా అందుకున్న మధులత వీరపనేనికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆర్. కిరణ్ కుమార్, బిజినెస్ మేనేజ్మెంట్ అధ్యాపకులు పద్మజ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన కృష్ణా వర్సిటీ ఉపకులపతి



ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ను గురువారం కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జి.జ్ఞానమణి కలక్టర్ ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కృష్ణా యూనివర్సిటీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల పై చర్చించారు.



బ్యాంక్ ఆఫ్ బరోడా సహకారంతో

పారిశుధ్య సిబ్బందికి రైన్ కోట్లు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ

బ్యాంక్ అఫ్ బరోడా 116 వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మధురానగర్ నుండి బి.ఆర్.టి.ఎస్ రోడ్ ఫుడ్ కోర్ట్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. తదుపరి శానిటేషన్ సిబ్బందికి కమిషనర్ చేతుల మీదుగా బ్యాంక్ అఫ్ బరోడా వారు అందించిన 116 రైన్ కోట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా డిప్యూటీ జనరల్ మేనేజర్, రీజినల్ హెడ్ విజయవాడ చందన్ సాహూ, డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఎ.వి.భాస్కరమ్, బ్యాంక్ సిబ్బంది, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

26న గంగూరులో గవర్నర్ పర్యటన

ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి - ఉయ్యూరు : ఈనెల 26వ తేదీన రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పెనమలూరు మండలం గంగూరులో పర్యటించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ సి.హరికిరణ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన రాష్ట్ర విత్తనాభివద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శేఖర్ బాబు, కష్ణాజిల్లా కలెక్టర్ పి రాజాబాబుతో కలిసి గంగూరులోని రైతు భరోసా కేంద్రాన్ని, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా హరికిరణ్ మాట్లాడుతూ 26న గవర్నర్ గంగూరులోని రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి అక్కడ రైతుల సంక్షేమం కోసం జరుగుతున్న వివిధ కార్యకలాపాలను పరిశీలిస్తారని, వ్యవసాయ అనుబంధ శాఖల ప్రదర్శనశాలలను తిలకిస్తారని, అనంతరం రైతులతో ముఖాముఖి మాట్లాడతారని తెలిపారు. ఇందుకోసం రైతులు నమోదు చేసుకునే కియోస్కును, సామాజిక తనిఖీ ప్రదర్శన, డిజిటల్ లైబ్రరీ రికార్డులు రిజిస్టర్లు వ్యవసాయ సలహా మండలి సభ్యుల జాబితా, ఈ– పంట నమోదు, బ్యాంకింగ్ కరస్పాండెంట్ కార్యక లాపాలు మార్క్‌ఫెడ్ సేకరణ, మందులు, మట్టి విత్తనాల పరీక్ష పరిక రాలు వంటివన్నీ సిద్ధంగా



ఉంచుకోవాలన్నారు. అలాగే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కస్టమ్ హైరింగ్ కేంద్రాల డ్రోన్ ప్రదర్శన, ఉద్యాన, పట్టు పరిశ్రమ, పశుసంవర్ధక, మత్స్యశాఖల ఆధ్వర్యంలో వివిధ ప్రదర్శనశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ పర్యటనలో ఇంకా ఉయ్యూరు ఆర్‌డిఒ విజయ్‌కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.పద్మావతి, డిఎంహెచ్ఓ డాక్టర్ గీతాబాయి, ఏడి సునీల్, డిఎల్‌డిఒలు సుబ్బారావు, నాంచారావు, తహశీల్దారు శివయ్య, ఎంపీడీవో సునీత శర్మ, గ్రామ వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

రైతు సదస్సు పోస్టరు ఆవిష్కరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో : కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు, ప్రమాదకరమైన చట్టాలను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 30న విజయవాడలో జరిగే సదస్సు పోస్టరును గురువారం రైతు సంఘాల సమన్వయ సమితి నాయకులు ఆవిష్కరించారు. విజయవాడ బాలోత్సవ భవన్లో జరిగిన ఈ కార్యక్రమంలో సమితి రాష్ట్ర కన్వీనరు వడ్డే శోభనాద్రీశ్వరరావు, రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు, ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, కౌలురైతు సంఘం నాయకులు జమలయ్య, జాగృతి రైతు సంఘం కార్యదర్శి మరీదు ప్రసాదుబాబు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ సోమనాథన్ కమిటీ సిఫార్సుల మేరకు కనీస మద్దతు ధరలు ఉండాలని కోరారు. అలాగే రైతు, కౌలు రైతులకు ఒక పర్యాయం రుణమాఫీ చేయాలన్నారు. మోడీ దుష్పరిపాలన నుండి రైతులు, శ్రామికులు, వ్యవసాయ కార్మికులను రక్షించాలని కోరుతూ జరిగే ఈ సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

రైవస్ కాల్వ పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని రైవస్ కాలువను గురువారం నగర పర్యటనలో భాగంగా క్షేత్ర స్థాయిలో విజయవాడ నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి నిడమానూరు వరకు పర్యటించారు. కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా శానిటేషన్ సిబ్బంది అప్రమత్తంగా వుండాలన్నారు.

మొదటిపేజీ తరువాయి

సీజనల్ వ్యాధులతో భయం...భయం...

పెరుగుతోంది. దీంతో సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశం ఉందని ప్రజలు ఆందోళనలు చెందుతున్నారు. విజయవాడ జిజిహెచ్‌కి వచ్చే వారిలో సీజనల్ వ్యాధుల పీడితుల సంఖ్య పెరిగినట్లు సమాచారం. సివియర్ బాడీ పెయిన్స్, హై టెంపరేచర్, గొంతు నొప్పి, కళ్లు ఎర్రబడటం, వికారం తదితర లక్షణాలతో కూడిన రోగులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. రోజుకు సగటున 350 మంది నుంచి 400 మంది వరకు ఇలాంటి రోగ లక్షణాలు కలిగిన బాధితులు చికిత్సల కోసం వస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రవేటు ఆసుపత్రుల్లో కూడా వీరి సంఖ్య పెరిగింది.

మురికివాడల్లో ఎక్కువ కేసులు

నగరంలోని స్లమ్స్ సీజనల్ వ్యాధులకు నిలయాలుగా మారుతున్నాయి. దీంతో మురికి వాడల్లోనే అధిక శాతం మంది సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. దాదాపు 90 శాతం కేసులు ఈ ప్రాంతాల్లోనే నమోదవుతున్నాయి. జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీ, లంబాడిపేట, వాంబేకాలనీ, ఆర్‌ఆర్‌పేట, కొత్తపేట, హిల్ ఏరియా, రాజీవ్‌నగర్ తదితర ప్రాంతాల్లో మలేరియా, మాచవరం, పాయకాపురం, భారతీనగర్, రాణిగారితోట, కొత్తపేట తదితర ప్రాంతాల్లో డెంగీ కేసులు ఎక్కువ కేసులు నమోదైనట్లు అధికారులు చెబుతున్నారు.

రోగాలు

వర్షా కాలంలో వచ్చే ప్రధాన సీజనల్ వ్యాధులు జలుబు, దగ్గు, గొంతు నొప్పి, జ్వరం, కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు, శ్వాసకోశ వ్యాధులతో పాటు తిన్న ఆహారం జీర్ణం కాకపోవడం, వికారం, హెపటైటిస్–ఏ వంటి జబ్బులతో పాటు ఇన్ఫ్లూఎంజా, మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు కూడా సీజనల్ వ్యాధులుగా పేర్కొంటారు.

బోట్లు ప్రారంభం

దోమలకు నిలయాలుగా మారుతున్న కాల్వలను బోట్ల సహాయంతో శుభ్రం చేయనున్నారు. నగరం గుండా ప్రవహించే ప్రధాన కాల్వలైన బుడమేరు, బందరు, ఏలూరు కాల్వల్లో నీటి ప్రవాహానికి అడ్డు తగులుతున్న ప్లాస్టిక్‌తో పాటు గుర్రపుడెక్క, తూటి ఆకు తదితర వ్యర్థాలను తొలగించేందుకు బోట్లను ఉపయోగించనున్నారు. దీని కోసం నూతనంగా మూడు బోట్లను విఎంసి కొనుగోలు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఒక్కో పడవలో నలుగురు చొప్పున సిబ్బందితో క్లీనింగ్ చేపట్టనున్నారు. వీటిని బుధవారం ప్రారంభించనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

కాల్వల్లో ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపునకు ప్రతిపాదనలు

ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తున్నామన్నారు. అయినప్పటికి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించేందుకు ప్రత్యేక మిషనరీ అవసరం ఉంటుందని అన్నారు. ఆర్టీసీ, రైల్వే స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రుల నుండి ప్రధానంగా వ్యర్థాలు కాలువలలో కలుస్తున్నాయన్నారు. ఎస్‌టిపి ప్లాంట్‌ల ద్వారా కొంత వరకు వ్యర్థాలను నివారించగలుగుతున్నామన్నారు. కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డా. సమీర్ శర్మ మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించేందుకు అవసరమైన మిషనరీ కొనుగోలుకు అవసరమైన ప్రతిపాదనలను సమర్పించాలని నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. కొనుగోలుకు అవసరమైన నిధులలో 75 శాతం నిధులను కాలుష్య నియంత్రణ మండలి ద్వారా సమకూరుస్తామని మిగిలిన 25 శాతం నిధులు నగర పాలక సంస్థ సమకూర్చుకోవాలన్నారు. కాలువలలో వ్యర్థాలను వేయకుండా వంతెనలపై ప్రత్యేక మెష్‌లను ఏర్పాటు చేయడానికి అవసరమైన ప్రతిపాదనలను రూపొందించాలని చైర్మన్ డా. సమీర్ శర్మ అన్నారు. వీడియోకాన్ఫరెన్స్‌లో నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ సత్యవతి, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి శ్రీనివాస్‌లు ఉన్నారు.

కాల్వల్లో క్లీనింగ్ బోట్లు ప్రారంభం

మొత్తం 8 బ్రిడ్జిలకు, ఏలూరు కెనాల్ మొత్తం 12 బ్రిడ్జిలకు, రైవస్ కెనాల్ మొత్తం 12 బ్రిడ్జిలకు గ్రిల్స్, సి.సి.కేమెరాలు, మైక్లు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహనా కల్పించే విధంగా కషి చేస్తున్నట్లు చెప్పారు. కాల్వల్లో పూల వ్యర్థాలు, ప్లాస్టిక్, లిక్విడ్, నివాస, వాణిజ్య వ్యర్థాలు నగర ప్రజలు నిత్యం కాలువలో వేస్తున్నారని, ఇప్పటి నుంచైనా వ్యర్థాలను కాలువలో వేయకుండా నగరపాలక సంస్థ శానిటేషన్ సిబ్బందికి ఇంటి నుండి వచ్చే చెత్తను వారి ఇంటి వద్దనే తడి పొడి, ప్రమాదకర వ్యర్థాలను వేర్వేరుగా విభజించి ఇవ్వాలని అన్నారు. నగరంలోని కాలువలను పరిశుభ్రంగా మార్చేందుకు, దిగువ ప్రాంతాల్లో నివసించే అనేక మంది ప్రజల జీవితాలను రక్షించడానికి, విజయవాడ నగర ప్రజలందరూ ఈ మిషన్‌లో బాధ్యతాయుతంగా పాల్గొనాలని అన్నారు. రానున్న రోజుల్లో నగరపాలక సంస్థ వారు పర్యాటక ప్రదేశాలుగా కాల్వల్లో ఈ బోటింగ్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేవిధంగా కషి చేస్తామని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకర రావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.పి.రత్నావళి, నగరపాలక సంస్థ అధికారులు, శానిటరీ ఇన్స్ పెక్టర్లు, పాల్గొన్నారు.

కోడిపందేలపై దాడులు

పారిపోతూ డబ్బు సంచులను పొదల్లో పారవేసి వెళ్లిపోయినట్లు చెబుతున్నారు. పోలీసులు పట్టుకున్న జూదరుల నుండి సుమారు రూ.50 లక్షలకుపైగా నగదు దొరికినట్లు చెబుతున్నారు. ఓ కళాశాల బస్సులో సుమారు 74 మంది జూదరులను పోలీసులు గన్నవరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గన్నవరం పోలీస్‌స్టేషన్ ఆవరణ ఖరీదైన కార్లతో నిండిపోయింది. సమాచారం తెలుసుకున్న జూదరుల స్నేహితులు పెద్దఎత్తున స్టేషన్ వద్దకు చేరుకున్నారు. గన్నవరం డిఎస్‌పి జయసూర్య పోలీస్‌స్టేషన్‌కు వచ్చి వెళ్లిపోయారు. పట్టుబడిన జూదరుల్లో రాజకీయ ప్రముఖులు ఉన్నట్లు తెలిసింది. ఎక్కువమంది అధికార పార్టీకి చెందినవారు కావడంతో ఉన్నత స్థాయి రాజకీయ ప్రముఖులు, ఎంఎల్‌ఎల నుండి వత్తిళ్లు వస్తున్నట్లు తెలిసింది. ఏదిఏమైనా గన్నవరం స్టేషన్లో కొన్ని గంటలపాటు హైడ్రామా నడిచింది. చివరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.



స్వాధీనం చేసుకున్న కార్లు

తుది ఓటర్ల జాబితాకు రాజకీయ పార్టీల సహకారం అవసరం

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ

ఇంటింటి పరిశీలన ద్వారా స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని ఎటువంటి లోపాలకు తావు లేకుండా పటిష్టమైన తుది ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీలు తమ సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు కోరారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గురువారం స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో భాగంగా ఇంటింటి సర్వే పై డిఆర్‌ఓ కె.మోహన్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీ రావు మాట్లాడుతూ ఇంటింటి పరిశీలన, స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి ఎటువంటి లోపాలకు తావులేకుండా పటిష్టమైన తుది ఓటర్ల జాబితాను రూపొందిస్తున్నామన్నారు

మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి : సిఐటియు



నిరసన తెలియజేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : మున్సిపల్ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) మచిలీపట్నం నగర కమిటీ ప్రధాన కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపును పురస్కరించుకుని కార్మికులను రెగ్యులర్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, 60 ఏళ్ళకు రిటైర్ అయ్యే కార్మికులకు గ్రాడ్యుటీ, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరుతూ స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద గురువారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి తనికొండ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు దుమ్ము, దూళి, మలినాలలో పనిచేస్తూ తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా పట్టణ ప్రజలకు సేవ చేస్తున్నారన్నారు. అటువంటి కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత లేదాని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు సిహెచ్ బుల్లెమ్మ, కమిటీ సభ్యులు సంఘం రెడ్డి కోటేశ్వరరావు, శిరం శెట్టి విజయ, పూసల భగవాన్, సాలా నాగబాబు, రెడ్డి నాగబాబు, రాణి మేకల రామయ్య, తదితరులు పాల్గొన్నారు. సిఐటియు మచిలీపట్నం ప్రధాన కార్యదర్శి సిహెచ్ జయరావు ధర్నాకు సంఘీభావం తెలిపారు.



ప్రమోషన్లలో రిజర్వేషన్లను అమలు చేయాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులకు రాజ్యాంగబద్ధంగా ప్రమోషన్లలో అందాల్సిన రిజర్వేషన్‌లను అడ్డుకునే ప్రయత్నాలను తిప్పి కొడతామని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు స్పష్టం చేశారు. స్థానిక బి ఆర్ అంబేద్కర్ సేవా సదన్ నందు సురేష్ బాబు గురువారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఎమ్మెల్వో(మిడిల్ లెవెల్ ఆఫీసర్స్) కమిటీ రిపోర్టు సాకుతో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో కాన్సిక్వేషన్ సీనియారిటీ కి బదులుగా క్యాచ్ అప్ రూల్ తీసుకురావటం బాధాకరం అన్నారు. కమిటీ రిపోర్ట్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రయోజనాలను దెబ్బ తీసేదిగాఉందని, రాష్ట్రంలో దాదాపు రెండు లక్షలకు పైగా ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులను తీవ్ర ఆందోళనకు గురిచేసేలా ఉందని తెలిపారు. ఉద్యోగుల ప్రమోషన్లకు సంబంధించి 85వ రాజ్యాంగ సవరణ ద్వారా స్పష్టంమైన నిబంధనలు ఉన్నాయని దానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. ఈనెల 23న ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో జరగనున్న ఛలో విజయవాడ కార్యక్రమానికి తమ అసోసియేషన్ పక్షాన పూర్తి మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నేతలు మేడేపల్లి సుబ్బారావు, నరేష్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

శ్మశానవాటికకు అనువైన స్థలం కేటాయించాలని వినతి

ప్రజాశక్తి-గుడివాడ : దళితుల శ్మశానవాటికకు ఉపయోగపడే ప్రాంతంలో భూమి కేటాయించాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల సుధాకార్ అన్నారు. గురువారం స్థానిక ఆర్‌డివో కార్యాలయం వద్ద గుడ్‌మెన్‌పేటకు చెందిన దళితులు ఎంఆర్‌పిఎస్ నాయకులతో కలసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కంచర్ల సుధాకార్ మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి గుడివాడ పర్యటనలో పాల్గొనప్పుడు దళితుల సమాధుల ఏర్పాటుకు నిధులను ప్రకటించడం జరిగిందన్నారు. సమాధులను ఏర్పాటుకు భూమిని అధికారులు 7కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేసేల చూడడం వల్ల దళితులు చనిపోయిన వారిని అంత దూరం తీసుకువెళ్ళాడం కష్టం అవుతుందనానరు. టిడ్కో ఇల్లు, జగనన్న కాలనీల సమీపంలో భూమిని కోలుగోలు చేసి అక్కడ శ్మశానవాటిక ఏర్పాటుకు అధికారులు చొరవ తీసుకోవాలన్నారు.



నిరసన తెలుపుతున్న దృశ్యం

అనంతరం ఆర్‌డివో కార్యాలయం ఏఓ సత్యసులోచనకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు వేశపొగు సుందరయ్య, అద్దంకి మాణ్కిలరావు, సిహెచ్ పాపరావు, బలసాని యోహన్, రావురి జోషఫ్, కొడాలి బాలు, అద్దంకి కమల్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-గన్నవరం : విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ గన్నవరం సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సిపిడిసిఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి. హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. పామర్తి నగర్ సెంటర్, రైస్ మిల్ బజార్, రాజీవ్ కాలనీ, ఎస్‌టిబిఎల్ కాలనీ, మల్లికార్జున స్కూల్ రోడ్డు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

రహదారులపై వీల్స్ ట్రాక్టర్లతో తిరిగితే చర్యలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : నాట్లు సీజన్ ప్రారంభమై నందున ట్రాక్టర్ల యజమానులు రైతులు తమ ట్రాక్టర్ల ను వీల్స్ తో రహదారులపై తిరిగితే చర్యలు తీసుకుంటామని ఆర్‌అండ్ బి డి ఈ హెచ్చరించారు. ఈ మేరకు ఆమె విలేకరులతో మాట్లాడుతూ దమ్ము ట్రాక్టర్లకు వీల్స్ తగిలించుకొని తిరగరాదని వాటికి పట్టాలు తగిలించి తిరగాలని లేదా ట్రక్కు లో వీల్స్ వేసుకొని పొలాల వద్ద మాత్రమే వాటిని తగిలించుకొని దమ్ము చేసుకోవాలని సూచించారు. దానికి భిన్నంగా సూచనలు పాటించకుండా సంచరించే వీల్స్ ట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జెఈఎం రమేష్ పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' సర్టిఫికెట్లు అందజేత



గూడూరులో...



పమిడిముక్కలలో...

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం కప్పలదొడ్డి, పోసినవారిపాలెం గ్రామాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పాల్గొని లబ్ధిదారులకు ఆదాయ కుల ధ్రువీకరణ పత్రాలు, రైస్ కార్డులు అందజేశారు. ఉత్తమ సేవలందించిన వాలంటీర్లను సత్కరించారు. కప్పలదొడ్డి గ్రామంలో 20 లక్షల వ్యయంతో నిర్మించిన ఆరోగ్య సంరక్షణ, వికాస కేంద్రం ప్రారంభించగా, 17 లక్షలతో నిర్మించిన నాలుగు సీసీ రోడ్లను మంత్రి ప్రారంభించారు. .ఈ కార్యక్రమాలలో గూడూరు ఎంపీపీ సంఘ మధుసూదనరావు, జడ్పిటిసి వేముల సురేష్ రంగబాబు, పెడన ఏఎంసీ చైర్ పర్సన్ చారుమతి రామానాయుడు, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ తలుపుల వెంకట కష్ణ, ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు జంపన ఫకీరు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వమని, జగనన్న సురక్ష ద్వారా 11 రకాల సేవలు అందజేస్తోందని పమిడిముక్కల మండల అధ్యక్షురాలు కాసాని వేదసుప్రజ అన్నారు. గురువారం మండలంలోని వీరంకిలో 'జగనన్న సురక్ష' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అభివద్ధి అధికారి సుధాప్రవీణ్, మండల జడ్పిటిసి ఏను వెంకటరమణ కుమారి, గ్రామ సర్పంచ్ కాసాని నాగేశ్వరమ్మ, గ్రామ కార్యదర్శి ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు గంజాల సీతారామయ్య, కొడమంచిలి మహేష్, వైఎస్ఆర్ పార్టీ నాయకులు ఏనుగు మస్తాన్రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలోని దోసపాడు సచివాలయ పరిధిలో పాములపాడు, దూళవానిగూడెం, నాగపురం, సోమవరపాడు, తమ్మలంపాడు, గ్రామాలకు సంబంధించిన జగనన్న సురక్ష కార్యక్రమం స్థానిక కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో వాలంటీర్ల ద్వారా కుల, మత, ఆదాయ, 11 రకాల ధ్రువపత్రాల కొరకు అర్జీలు పెట్టుకున్న 1311 ధ్రువపత్రాలను ఎంపిపి గోగం సురేష్, వైసిపి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ళ సోమేశ్వరరావు, సచివాలయాల మండల కన్వీనర్ జాజుల చిన్నారి, మాజీ జెడ్పిటిసి మూల్పూరి హరీషలు అందించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జెడి ఏఎస్‌ఏ దివాకర్, ఎంపీడీవో టి. సీతామహాలక్ష్మి, తహసిల్దార్ వి. నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి సాగర్ రాణి, నాగాపురం సర్పంచ్ నాగదేసి సుబ్రహ్మణ్యం, పాములపాడు సర్పంచ్ ప్రత్తిపాటి హర్షవర్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు:** కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉల్లిపాలెం సచివాలయం పరిధిలో ఉన్న హంసలదీవి, ఉల్లిపాలెం గ్రామపంచాయతీ లలోని గ్రామాలలో గల 382 మంది కి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఉచితంగా ఇన్కమ్, క్యాస్ట్, ఫ్యామిలీ మెంబర్స్, ఆధార్, జనన మరణ ధ్రువీకరణ పత్రాలు, కౌలు రైతు గుర్తింపు కార్డులు ఇలా 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందజేశారు.కోడూరు మండలం ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి, ఉల్లిపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ వెర్రి పావని, కోడూరు మండలం జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, కోడూరు పిఎస్ఎస్ అధ్యక్షులు పరిసే మాధవరావు, ఉల్లిపాలెం పిఎస్ఎస్ అధ్యక్షులు కటకం కుటుంబరావు, హంసలదీవి గ్రామపంచాయతీ సర్పంచ్ కొక్కిలిగడ్డ బిక్షాలు పాల్గొన్నారు.

విఆర్ఒకు సత్కారం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : బదిలీపై వెళ్తున్న మండలంలోని వడ్లమన్నాడు వీఆర్వో సనకా విజయభాస్కరరావుకు పంచాయతీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. గ్రామస్తులకు రెవెన్యూ సేవలు అందించడంలో ఎనలేని కషి చేశారని సర్పంచ్ కటికల జ్యోతి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సిహెచ్ ఉమామహేశ్వరరావు, పిన్నేరు ప్రభాకర్‌రావు, శేషం పాండురంగారావు తోట సుబ్బారావు, సచివాలయ, పంచాయితీ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

'జనం కోసం జనసేన'

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని రామకోటిపురం గ్రామంలో 17వ రోజు జనం కోసం జనసేన కార్యక్రమం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు బొప్పన భాను ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అణిచివేత విధానాలను ఎండగడుతూ రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, మండల పార్టీ ఉపాధ్యక్షులు తుంగల నరేష్, బొప్పన పథ్వి, కోసూరు అవినాష్, భోగిరెడ్డి నాగేశ్వరరావు, మునిపల్లి శ్రీలక్ష్మి అడపా, ప్రభాకర్, కమ్మిలి సాయి భార్గవ పాల్గొన్నారు

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కషి చేయాలని ఎంపీపీ కొడాలి సురేష్ అన్నారు. స్థానిక పంచాయతీ ఆవరణలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వక్షాలు పడిపోయాను వాటి స్థానంలో తిరిగి మొక్కలు నాటకం జరుగుతుందని తెలిపారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయం వద్ద మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దారపు శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి ఎ జే ఎల్ నరసింహారావు సిబ్బంది పాల్గొన్నారు.

ఆవాసాల మధ్యే నీటికుంటలు

- ఈగలు, దోమలతో అనారోగ్యంపాలు

ప్రజాశక్తి-చల్లపల్లి : ఆవాసాల మధ్య పల్లపు ప్రాంతం చెత్తా చెదారంతో నిండి ఇటీవల కురిసిన వర్షాలకు తటాకంగా మారి రోగాలకు నిలయంగా మారిందని పరిసర ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చల్లపల్లి మండలం వెలివోలు గ్రామం ఎస్సీ కాలనీ వాసుల అందించిన వివరాల ప్రకారం కాలనీలో ఆవాసాల మధ్య ఏర్పడిన పల్లపు ప్రాంతం చిన్నపాటి వర్షానికే తటాకంగా మారుతుందన్నారు. ఈ తటాకం ఈగలకు దోమలకు నిలయంగా రోగాలకు కలుగ చేస్తున్నాయంటున్నారు. పల్లపు ప్రాంతంలో వద్ధి చెందిన ఈగలు, దోమలు వల్ల అనారోగ్యం పాలవుతున్నావని ఆవేదన వ్యక్తం చేశారు. పరిసర ప్రాంతాల గహదారులు చెత్తాచెదారం వ్యర్థ పదార్థాలను ఆ ప్రాంతంలో వేయటం వల్ల, కుళ్ళిన వ్యర్థ పదార్థాల నుండి వెదజల్లుతున్న దుర్వాసన వల్ల జలుబు, దగ్గు లాంటి రోగాలు వ్యాప్తి చెందుతున్నాయని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈగలు దోమలు పరిసర ప్రాంతాల్లో ని ఇళ్లల్లోకి చొరబడి అవి చేస్తున్న శబ్దానికి నిద్ర కూడా పోలేని పరిస్థితులు నెలకొన్నాయని విచారం వ్యక్తం చేస్తున్నారరు. ఇప్పటికైనా పంచాయతీ పాలకులు మా పరిస్థితులు గ్రహించి, స్పందించి పల్లపు ప్రాంతంలో వ్యర్థ పదార్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇది సీజనల్ వ్యాధులకు సమయం కావున పరిసరాలలో బ్లీచింగ్ చాల్లించాలని కోరుతున్నారు.



వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక పశ్చిమ నియోజకవర్గంలోని 46వ డివిజన్ కొండ ప్రాంతంలో నూతనంగా నిర్మించనున్న వాటర్



ట్యాంకుకు గురువారం ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ 2 కోట్ల 50 లక్షల రూపాయలతో వాటర్ ట్యాంకు నిర్మాణం చేపట్టటం జరిగిందన్నారు. ప్రజలందరికీ సురక్షితమైన తాగునీరు ఇవ్వడం కోసం కషి చేయడం జరుగుతుందన్నారు. ఈ డివిజన్‌లో కొండప్రాంతంలో వున్న అన్ని రోడ్లకు అడ్డ రోడ్ వరకు ర్యాంపులు వెయ్యడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, రాయన నరేంద్ర, దుర్గ గుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, వెన్నం రజినీ కుమార్, మజ్జి శ్రీదేవి శ్రీనివాస్, శీరం వెంకట్రావు, ట్రాక్టర్ రాము, చింతల చెరువు నాని, పల్లా దుర్గారావు, పరాల లెనిన్, కొరికాని అనురాధ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

200 మందికి అన్నదానం

ప్రజాశక్తి-వన్‌టౌన్: ప్రముఖ పారిశ్రామికవేత్త ఆకుల రాజేశ్వరరావు 18వ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం



విద్యాధరపురం హెడ్ వాటర్ వర్క్స్ దగ్గర రాజేశ్వరరావు ముని మనుమరాలు ఆకుల లక్ష్య చేతుల మీదుగా షుమారు 200 మంది పేదలకు అన్నదానం గురువారం జరిగింది. ప్రతి ఏడాది అయన పేరు మీద పేదలకు అన్నదానం, వస్త్రదానం, చదువుకునే పిల్లలకు బుక్స్ ఇవ్వడం జరుగుతుందని రాజేశ్వరరావు కుమారుడు, వైసీపీ రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాసకుమార్ తెలిపారు. తన సేవానిరతితో స్వర్గీయ రాజేశ్వరరావు ప్రజల మనస్సుల్లో చెక్కుచెదరని స్థానం సంపాదించుకున్నారని ఈ సందర్భంగా పలువురు ఆకుల రాజేశ్వరరావుకు నివాళులర్పించారు.

స్మాల్ క్యాప్ ఫండ్ విడుదల

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ప్రముఖ జీవిత భీమా సంస్థలలో ఒకటైన టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ (టాటా ఏఐఏ) మొట్ట మొదటి స్మాల్ క్యాప్ ఫండ్, డిస్కవరీ ఫండ్‌ను విడుదల చేసినట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ హర్షద్ పాటిల్ తెలిపారు. బెంజిసర్కిల్ వద్దగల సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ కొత్త ఫండ్ పాలసీదారులకు స్మాల్ క్యాప్ మార్కెట్ క్యాపిటలైజేషన్ స్టాక్‌లలో పెట్టుబడి పెట్టడం ద్వారా దీర్ఘకాలంగా మూలధన వృద్ధి పొందే అవకాశం అందిస్తుందన్నారు. కొత్త ఫండ్ ఆఫరింగ్ ఈ నెల 24 వరకు యూనిట్‌కు రూ.10తో అందుబాటులో ఉంటుందన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా రహదారులు, పొలాల రహదారులు బురదమయంగా మారాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శ్రీను తెలిపారు. రాబోయే మూడు రోజులు కూడాను వాతావరణ పరిస్థితి ఇలాగే ఉన్నందున రైతులు తన పొలాలకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి అన్నారు.

రోడ్డు పరిశీలన

ప్రజాశక్తి-ఎ.కొండూరు : వైసిపి అసమర్ధ పాలనకు నిదర్శనం గిరిజన తండాలకు వెళ్లే రోడ్లేనని టిడిపి తిరువూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి శావల దేవత్ అన్నారు. మండలంలోని కృష్ణారావుపాలెం పరిధిలో గల కేస్య తండా మాధవరం గ్రామపంచాయతీ పరిధిలోని తండాల్లో రోడ్ల దుస్థితిని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న అసమర్ధ చర్యల వల్లే గిరిజనులకు ఈ దుస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం వల్ల ఎక్కడి మురుగునీరు అక్కడ నిలిచి ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు, రాజేష్ కన్నా పాల్గొన్నారు.

కూలి పెంచాలని ముఠా కార్మికుల ప్రదర్శన

ప్రజాశక్తి-విజయవాడ: పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల కనుగుణంగా కూలి పెంచాల్సిన యాజమాన్యం మొండికేయడంతో విసిగివేశారిన ముఠా కార్మికులు ముఠా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. గురువారం జరిగిన ఈ ప్రదర్శన గవర్నర్‌పేట ఆలీభేగ్ వీధి నుంచి ప్రారంభమై పాతబస్టాండ్, బకింగ్‌హామ్‌పేట పోస్టాఫీసు సెంటర్, బీసెంట్ రోడ్డు, జైహింద్ కాంప్లెక్స్ మీదుగా ఎన్‌టిఆర్ కాంప్లెక్స్ వరకు జరిగింది. కార్మికుల ఆందోళనకు సంపూర్ణ మద్దతునిచ్చి పాల్గొన్న సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ పోరాటాల ద్వారానే ముఠా కార్మికులు కూలి పెంచుకోగలుగుతారని అన్నారు. రెండు సంవత్సరాలకు ఒక సారి పెంచాల్సిన కూలి రేట్లను గత జూన్ మొదటి నుంచి పెంచకుండా ఆయా షాపుల యాజమాన్యాలు మొండికేయడం దారుణమన్నారు. కూలి రేట్లు పెంచాలని యూనియన్ తరుపున కార్మికులు నోటీసులిచ్చినా కనీసంగా యాజమాన్యాలు చర్చలకు పిలవకపోవడం దారుణమన్నారు. యాజమాన్యం దిగి వచ్చేంత వరకు వివిధ రూపాల్లో కార్మికుల ఆందోళన కొనసాగుతుందన్నారు. నిత్యావసర సరుకులు, వంట గ్యాస్, విద్యుత్, విద్యా, వైద్యంనకు అయ్యే ఖర్చులు పెరిగాయని తెలిపారు. ఆస్తి పన్ను, చెత్త పన్ను, మంచి నీటి ఛార్జీలు, ఇంటి అద్దెలు విపరీతంగా పెరిగాయన్నారు. ముఠా కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు సమగ్ర చట్టం చేయనందున సంక్షేమ కార్యక్రమాలు అమలు కావడం లేదన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో న్యాయంగా కూలి రేట్లు పెంచాలని ముఠా కార్మికులు కోరుతున్నా యాజమాన్యం కనీసంగా చర్చలకు పిలవకపోవడం దారుణమనానరు. ఈ కార్యక్రమంలో ముఠా కార్మిక సంఘం నేతలు ఎం.బ్రహ్మయ్య, ఎం.సీతారాములు, సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎంవి సుధాకర్, కె దుర్గారావు, నాయకులు ఇవి నారాయణ, చౌదరి, నర్సింహులు, ఎల్ వెంకట్రావు, శ్రీరాములురెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై యుటిఎఫ్ వినతి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: గత నెలలో జరిగిన సాధారణ బదిలీలు, రీ ఆప్పోర్షన్ ద్వారా బదిలీలు, ప్రమోషన్లు, హైస్కూల్ ప్లస్‌టూ బోధించానికి వెళ్లిన పీజీటీలు ఉపాధ్యాయులకు సంబంధించిన జీతాలు వెంటనే చెల్లించాలని ఎన్‌టిఆర్ జిల్లా విద్యాశాఖాధికారి రేణుకకు యుటిఎఫ్‌ఎన్‌టిఆర్ జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది. ఈసందర్భంగా గురువారం నగరంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు కె.శ్రీనివాసరావు, సుందరయ్యలు వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జీతాల చెల్లింపులకు సంబంధించి త్వరతగతిన ట్రెజరీలకు ఆదేశాలు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. నూతనంగా ఉన్నత పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులు కేటాయించిన వాటికి డిడివో కోడ్‌లురావాల్సి ఉన్నందున త్వరతగతిన కోడ్స్ ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నందిగామ, కంచికచర్ల మండలాలకు సంబంధించిన ఎంఈవో పోస్టులో విద్యాశాఖ అధికారి నేటికీ విధుల్లో చేరకపోవడం వల్ల ఉపాధ్యాయుల జీతాల బిల్లు పెండింగ్‌లో ఉందన్నారు. గత నెలలో ఏర్పడిన ఎంఇఒ ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. జిల్లా విద్యాశాఖాధికారిని కలిసిన వారిలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యస్.పి. మనోహర్ కుమార్, జిల్లా ఆడిట్ సభ్యులు ఏ.గోపాలకృష్ణ తదితరులు ఉన్నారు.



వాటర్ కూలర్‌ను అందజేస్తున్న దాత

దుర్గగుడికి విరాళాలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడికి సుమారు రూ.60 వేల విలువ గల 150 లీటర్ల సామర్థ్యం గల వాటర్ కూలర్‌ను గురువారం వుంటుర్‌పల్లి అనిల్ శేష్‌కుమార్, నీతలు ఆలయ కార్యనిర్వాహనాధికారి దర్భముళ్ల భ్రమరాంబని కలిసి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, ప్రధానార్చకులు బద్రీనాధ్ బాబు పాల్గొన్నారు. అలాగే నితాన్నదానం పథకానికి ముత్యాలంపాడుకు చెందిన పాంచాలవరపు కామేశ్వర శర్మ, నాగలక్ష్మి రూ.1,11,116 గురువారం ఆలయ అధికారులను కలిసి దేవస్థానానికి చెక్కు రూపంలో విరాళం అందజేశారు. దుర్గమ్మను రాష్ట్ర దేవాదాయ కమిషనర్, సెక్రటరీ ఎస్.సత్యనారాయణ గురువారం దర్శించుకున్నారు. దుర్గమ్మకు టిటిడి టెక్నికల్ అడ్వైజర్ నాగం అమర్, మేనేజర్ సందీప్‌రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ చంద్రశేఖర్‌రెడ్డి సారె సమర్పించారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, సభ్యులు చింతా సింహాచలం, టి.వేదకుమారి వారికి స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు.



152 మందికి వైద్య సేవలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ

నగరంలోని ఆంధ్రా హాస్పటల్స్ ఆధ్వర్యంలో ఉచిత పిల్లల వైద్య శిబిరం, అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు హాస్పటల్ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ పి.వి. రామారావు తెలిపారు. సినీ హీరో మహేష్‌బాబు కుమార్తె సితార పుట్టిన రోజు సందర్భంగా తెనాలిలోని బుర్రిపాలెం నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి నెలా ఆంధ్రా హాస్పటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడంతో పాటు అక్కడి స్థానికులకు వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. చిన్న పిల్లలకు సంబంధించి వర్షాకాలంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని, ఎటువంటి ఆహారాన్ని అందించాలో తెలియచేసినట్లు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో భాగంగా 152 మంది చిన్నారులకు వైద్య సేవలను అందించి, అవసరమైన వారికి ఉచిత మందులను అందచేసినట్లు తెలిపారు.

53వ డివిజన్‌లో 'భవిష్యత్తుకు గ్యారంటీ'

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఎటువంటి అంక్షలు లేని మినీ మేనిఫెస్టోని చంద్రబాబు ప్రవేశపెట్టారని, దానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని తెలుగుదేశం పశ్చిమ మైనార్టీ నాయకులు ఎంఎస్.బేగ్ అన్నారు. గురువారం 53 డివిజన్‌లో టిడిపి డివిజన్ అధ్యక్షులు రావూరి సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ బూర కనకారావు ఆధ్వర్యంలో భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బేగ్ మాట్లాడుతు చంద్రబాబు మహిళలకు ప్రవేశపెట్టిన పథకాలలో జిల్లా పరిధిలో ఉచిత ఆర్టీసీ ప్రయాణం గాని, తల్లికి వందనం కానీ, ఆడబిడ్డ నిధిగాని, సంవత్సరానికి మూడు గ్యాస్ బండలు ఉచితం పథకాల గురించి ప్రజల్లో మంచి స్పందన కన్పిస్తోందని చెప్పారు. టిడిపి ప్రభుత్వ హయాంలో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారని, వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓట్లువేసి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకొని తద్వారా మహిళల అభ్యున్నతికి పునాదులు



వేసుకోవల్సిన అవసరం మహిళల అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రావూరి సత్యనారాయణ, నగరాల సాధికార సమితి కన్వీనర్ మరుపిళ్ల తిరుమలేష్, తిరువాయిపాటి మధుసూధనరావు, షేక్ తారిక్ అజీజ్, తోత్తడి ఫణితేజ్, కోవెలకోర్ మహేష్, సింహాద్రి కళాధర్, సయ్యద్ ఇమ్రాన్, భక్తవలసం హరిమాణిక్యం, సయ్యద్ అమీర్ అలీ, లక్కోజు రాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామ్మోహన్‌రావు

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కె.రామ్మోహన్‌రావు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్

పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, జాతీయ నైపుణ్యాభివద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక నైపుణ్యాభివద్ధి కార్యక్రమాలు అనే అంశంపై కార్యశాల నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మేకా రమేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కె.రామ్మోహన్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నత విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడంలో భాగంగా అప్రెంటిస్ షిప్ మిళితమైన డిగ్రీ కోర్సులను త్వరలో ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి విద్యార్థి అప్రెంటిస్ షిప్ ద్వారా పరిమిత కాలం పరిశ్రమలలో పనిచేసి వత్తి నైపుణ్యం గడించటంతో పాటు స్టైపండు కూడా సంపాదించగలరని తెలియజేశారు. జాతీయ నైపుణ్యాభివద్ధి సంస్థ నేషనల్ హెడ్ మయాంక్ భట్నగర్ జాతీయ నైపుణ్యాభివద్ధి సంస్థ దేశవ్యాప్తంగా యువత నైపుణ్యాలు పెంపొందించడానికి రూపొందించిన శిక్షణా కార్యక్రమాలు, వాటి ప్రాధాన్యత, అమలు తీరు గురించి వివరించారు. జాతీయ నైపుణ్యాభివద్ధి సంస్థ స్ట్రాటజీ మేనేజర్ గురుప్రీత్ కౌర్ మాట్లాడుతూ అప్రెంటిస్ షిప్ సమ్మిళిత డిగ్రీ కోర్సులు, క్రెడిట్ ఫ్రేమ్ వర్క్ గురించి తెలియజేశారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పి.ఎం.కె.వి.వై) పథకం డిప్యూటీ జనరల్ మేనేజర్ స్వాతి సింగ్ ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశాలను, తద్వారా యువతకు లభించే ఉపాధి అవకాశాల గురించి విశదీకరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ నైపుణ్య అభివద్ధి సంస్థ పరిశ్రమల అనుసంధాన మేనేజర్ పంకూరి బోర్గైన్, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిపుణుడు ఏ.ఆర్.స్వామినాథన్, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ విపణి ఆధారిత భాగస్వామ్యాల డిప్యూటీ జనరల్ మేనేజర్ హనీ పమ్నానీ, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అకడమిక్ ఆఫీసర్ మాధ్యూ శ్రీరంగం, కళాశాల డైరెక్టర్ వేమూరి బాబురావు, డీన్ ప్రొఫెసర్ రాజేష్ జంపాల తదితరులు పాల్గొన్నారు.